మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 1 - నవంబర్ - 2026 : పేజీలు 12

సైకిల్ గుర్తుకు ఓటేస్తేనే పల్లెల్లో ప్రగతి...



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం అక్టోబర్ 31మనంన్యూస్ : స్థానిక ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి మంచికోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా ఎంపిక చేశామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అటు వంటి అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి మిగతా 2లో

పోలింగ్ రోజు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



- ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత
- పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఉండరాదు
- 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ఎన్నికలు జరిగే పట్టణానికి సంబంధం లేని బయటి వ్యక్తులు తక్షణమే ప్రాంతాన్ని విడిచివెళ్లాలి
- ఓటర్లను ప్రలోభపెట్టినా, బెదిరించినా, అడ్డుకున్నా చట్టపరమైన చర్యలు
- పోలింగ్ కేంద్రాల వద్ద అనుమతి లేని వ్యక్తులు, వాహనాలకు ప్రవేశం లేదు
- జిల్లా ఎస్పీ పి. జగదీష్

అనంతపురం, అక్టోబర్ 31 మనం బ్యూరో :

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను స్వేచ్ఛా యు తంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమా వళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లాఎస్పీ పి.జగదీష్ సూచించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైనపోలీసు బందో బస్తు ఏర్పాటుచేశామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలింగ్‌రోజు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు: 144 సెక్షన్ అమలు : అమలులో ఉన్న సెక్షన్ 144,పోలీస్ యాక్ట్ 30 నిబంధనల ప్రకారం నిషేధిత గుంపులుగా ఏర్పడటం, అన వసరంగా ప్రజలు గుమిగూడటం, అనుమతి లేని ఊరే గింపులునిర్వహించడం చేయరాదు. 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు : పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఉండటం, ఎన్నికల ప్రచారం చేయడం, ఓటర్లను ప్రభావితం చేయడం, ఓటు వేయాలని ఒత్తిడి చేయడం

మిగతా 2లో

అనంతపురంలో ఉన్మాది ఘాతుకం...

స్కూలు గదిలోనే విద్యార్థినిపై రక్తపాతం



- రాప్తాడు హైస్కూల్లో దారుణం.. తరగతి గదిలోకి చొరబడి విద్యార్థినిపై రంపంపుతో దాడి
- రాప్తాడు పాఠశాలలో భద్రతా లోపాలు.. విద్యార్థినిపై విద్యుత్ రంపంతో దాడి
- పాఠశాలలోకి రంపంతో వ్యక్తి ప్రవేశం.. పదో తరగతి బాలికపై దారుణ దాడి
- బాధితులను ఫోన్లో పరామర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్య కుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, అక్టోబర్ 31 మనం బ్యూరో :

అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్) తరగతి గదిలో శనివారం ఉదయం జరిగిన విద్యార్థినిపై దాడి ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన సమగ్ర వివరాలు:

ఘటనజరిగినతీరు:శనివారం పాఠశాలలో తరగతులు ప్రారంభమైన కొద్దిసేపటికే, పదో తరగతి విద్యార్థులు పాఠాల్లో నిమగ్నమై ఉన్నారు. అదే సమయంలో 21 ఏళ్ల హేమంత్ అనే యువకుడు చెట్ల కొమ్మలు కోసే ఎలక్ట్రిక్/పవర్ రంపంతో ఉన్నపలంగా తరగతి గదిలోకి చొర బడ్డాడు. పదో తరగతి చదువుతున్న ఒక బాలికపై ఉన్మాదిలా విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. ఈ హఠాత్ పరిణామంతో పాఠశాల ప్రాంగణంలో తీవ్ర భీతావహ వాతావరణం నెలకొంది.

బాధితులకుగాయాలు... ప్రధాన బాధితురాలు: ఉన్మాది జరిపిన దాడిలో బాలిక తల, ముఖం, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. రక్తం ఓడుతూ కిందపడిపోయిన ఆమెను ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి (జిజిహెచ్) తరలించారు.మరోవిద్యార్థినికి గాయాలు: ప్రధాన బాధితురాలిని కాపాడేందుకు ప్రయత్నించిన మరో పదో తరగతి

మిగతా 2లో

ఎన్నికల మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాం



- సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం
- జిల్లా వ్యాప్తంగా రేపటి పోలింగ్ సంబంధించి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు కూడా చాలా వరకు పూర్తి చేశాం
- ప్రతి ఒక్కరూ కూడా వాళ్ళ ఓటు హక్కు ఖచ్చితంగా ఉపయోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్
- తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్

అనంతపురం,కలెక్టరేట్ అక్టోబర్ 31 మనంన్యూస్ :

మున్సిపల్ ఎన్నికల మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టామని, ఈరోజు సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారంతాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్‌సెంటర్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అనంతపురం కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఈరోజు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం చేపడుతున్నామని, అనంతపురంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో కూడా డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశాం.. డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతానికి అయితే ఎటువంటి సమస్యలు లేవన్నారు. మున్సిపాలిటీలకు సంబంధించి

మిగతా 2లో

ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎన్నికలు నిర్వహించాలి

ధర్మవరం మున్సిపల్ ఎన్నికలకు సర్వసిద్ధం.. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ శ్యామ్ కుమార్



ధర్మవరం, అక్టోబర్ 30 (మనంన్యూస్):

ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా, ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ కుమార్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. శనివారం ధర్మవరంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి పలు సూచనలు,సలహాలుఅందించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు

మిగతా 2లో

అనంతపురంలో ఉన్మాది ఘాతుకం.. స్కూలు గదిలోనే విద్యార్థినిపై రక్తపాతం

బాలికకు కూడా ఈ దాడిలో గాయాలయ్యాయి.
నిందితుడి అరెస్ట్:దాడికి పాల్పడిన అనంతరం నిందితుడు హేమంత్ ఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టి, ధర్మవరంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దాడికి గల వ్యక్తిగత కారణాలు లేదా వైషమ్యాల కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నాయకులు, ప్రభుత్వ స్పందన...సీఎం నారా చంద్రబాబు నాయుడు: ఈ ఘటనపై తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలి తల్లితో నేరుగా ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించడమే కాకుండా, స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉ మంత్రి నారా లోకేష్:విద్యాసంస్థల్లో ఇలాంటి అమానుష ఘటనలు జరగడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్: జిల్లా ఎస్పీ,వైద్యఅధికారులతో మాట్లాడిబాధితులకు అత్యవసర వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలోకి విద్యార్థి కాని వ్యక్తి రంపంతో ఎలా ప్రవేశించగలిగాడనే దానిపై భద్రతా లోపాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

రొళ్ల కూటమి జడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప



రొళ్ల, అక్టోబర్ 31,మనంన్యూస్: ఇదే నెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా రొళ్ల మండలం కూటమి టీడీపి జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిం చాలి న్నందిగా టీడీపి రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప తెలిపారు. జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ శనివారం రొళ్ల మండలం హులికుంట పంచాయతీ గ్రామాలు వన్నారనపల్లిలో కూటమి టిడిపి అభ్యర్థులు, కూటమి నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రొళ్ల మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్న విషయం తెల్సిందే. కావున ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీ తో గెలిపించాల్సిందిగా ప్రజలను పాండురంగప్ప కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డి ప్రచారం



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 31 మనంన్యూస్ : చెన్నేకొత్తపల్లి ఎంపీటీసీ -1 స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి చిన్నపల్లి, ఎస్టీకాలనీ,ఎర్రంపల్లి గ్రామాలలోశనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మండల జెడ్పీటీసీ స్థానానికి ఎం శివలక్ష్మి నీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించిన తెలుగుదేశం పార్టీ పంచాయితీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటేస్తేనే పల్లెల్లో ప్రగతి...ఎమ్మెల్యే కాలవ

ప్రజలేబాటలువేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండల కేంద్రంతో పాటు గోనబావి, సిరిగేదొడ్డి, పూల కుంట గ్రామాల్లో శనివారం ఆయన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారం ఎంతో అవసరమని వివరించారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రాయదుర్గం నియోజకవర్గానికి సుమారు రూ.1,350 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గుమ్మగట్ట మండలంలోనూ తాగునీటి పనులు, తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, పాఠశాలలు, గ్రామీణ ఆరోగ్య వైద్యశాల భవనాలు, మురుగునీటి కాలువలు తదితర మౌలిక వసతుల కల్పనకుప్రభుత్వంనిధులు మంజూరు చేస్తోంద న్నారు. త్వరలో 16వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రా



నికి సుమారు రూ.12 వేల కోట్ల నిధులు మంజూరు కానున్నాయని వివరించారు. వీటిలో ఎక్కువ భాగం ఉపయోగించుకొని మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలవాలన్నారు. ఎన్నికల్లో ఎక్కడ సైకిల్ గుర్తు కనిపించినా దానిపై ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో ఆశీర్వ దించాలని కోరారు. వైసీపీ నాయకుల నీడ కూడా ఈ మండలంపై పడకూడదన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలోనూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే విజయం సాధించేలా ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ అభ్యర్థులను ఓటర్లకు పరిచయం చేసి, వారి సేవాభావం, అంకితభావాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నా, ఘోరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలురావాలన్నా, ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగాలన్నా స్థానిక సంస్థల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపు కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఆదరాభి మానాలు, సహ కారంతోనే అభివృద్ధి లక్ష్యాలను సాధించగల మన్నారు. అంకితభావంతో పనిచేసే మంచి అభ్యర్థులనుఎన్నుకొని,మీ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను వారి ద్వారా సాధించుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిద్దింటి ధానవేంద్ర, జెడ్పిటిసి అభ్యర్థి కురుబ లక్ష్మీ, ఎంపిపి అభ్యర్థి కాలవ సన్నన్న, యువత రమేష్, ఉస్మాన్, తలారి లావణ్య, సిరిగేదొడ్డి ఎంపిటిసి అభ్యర్థి నాగరాజు,గుమ్మఘట్ట ఎంపిటిసి అభ్యర్థి కురుబ నిర్మలమ్మ, గొనభావి ఎంపిటిసి అభ్యర్థి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాం

మొదటిపేజీ తరువాయి...

జిల్లాలోతక్కువపోలింగ్ స్టేషన్స్ గుత్తిలో ఉన్నాయి.. ఎక్కువ అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్నాయి. పోలింగ్ కు ప్రతి చోట కూడా బేసిక్ అరేంజ్మెంట్స్ అన్నీ చేయడం జరిగిందన్నారు. ఈరోజు సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంపూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నాం.. పోలింగ్ స్టాఫ్ చేరుకునే లొకేషన్స్ లో కూడా దానికి సంబంధించిన ఏర్పాట్లు, భోజనం ఏర్పాట్లు, వసతి లాంటి సౌకర్యాలు అన్నీ కూడా చేశామన్నారు. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా చక్కగా మున్సిపల్ కమిషనర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని,ప్రతి చోట కూడా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో షామియానాలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది.. జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క పోలింగ్ బూత్ కి సంబంధించినమెటీరియల్స్ ఆ పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రేపటి పోలింగ్ సంబంధించి లా అండ్ ఆర్డర్ఏర్పాట్లు కూడా చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారుగా 1800 పోలీస్ సిబ్బందిని అందరినీ కూడా ఎన్నికలు జరిగే పలు ప్రాంతాల్లో భద్రత అవసరాల దృష్ట్యా తగినంత బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా సుమారుగా ఒక 1600 దాకా సచివాలయం, ప్రభుత్వ సిబ్బందిని క్యూ నిర్వహణకోసం కూడా పెట్టుకోవడం జరిగింద న్నారు. రేపు ఎటువంటి ఇబ్బంది లేకుండా లా అండ్ ఆర్డర్ సమస్యలు ఏమి లేకుండా పోలింగ్ నిర్వహణకు ప్రతి ఒక్కరూ కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.దయచేసి ప్రతి ఒక్కరు కూడా వాళ్ళ ఓటు హక్కు ఖచ్చితంగా ఉపయోగించుకోవాలని కోరుతున్నామన్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరు కూడా వచ్చి పోలింగ్ లో పాల్గొని వాళ్ళ ఓటు హక్కు వాడుకోవాలని కోరుతున్నామని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, డిఈ, ఆర్ఓ విజయలక్ష్మి, ఎలక్షన్ అధికారులు,పాల్గొన్నారు.

పోలింగ్ రోజు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

పూర్తిగా నిషిద్ధం. బయటి వ్యక్తులు వెళ్లిపోవాలి : సంబంధిత మున్సిపల్ ఎన్నికల పరిధిలో ఓటర్లు కాని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఇతర బయటి వ్యక్తులు ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సమయానికి ఆ ప్రాంతాన్ని విడిచివెళ్లాలి. ఓటర్లకు స్వేచ్ఛ : ఓటర్లను బెదిరించడం, ప్రలోభపెట్టడం, ఓటు వేయకుండా అడ్డుకోవడం, నిర్దిష్ట అభ్యర్థికి ఓటు వేయాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలకు పాల్పడరాదు. పోలింగ్ ఏజెంట్లకు నిబంధనలు : ఎన్నికల అధికారులు అనుమతించిన పోలింగ్ ఏజెంట్లు మాత్రమే చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులతో విధుల్లో ఉండాలి. అనుమతి లేని వ్యక్తులు పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించరాదు.
మొబైల్ ఫోన్ల వినియోగం :పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ ఫోన్లు వినియోగించడం, ఫొటోలు, వీడియోలు తీయడం, ఓటు గోప్యతకు భంగం కలిగించడం చేయరాదు. ఆయుధాలు, నిషేధిత వస్తువులు : పోలింగ్ కేంద్రాల వద్దకు ఆయుధాలు, మారణాయుధాలు, నిషేధిత వస్తువులతో రావడం నిషిద్ధం.వాహనాల రాకపోకలు : ఎన్నికల సంఘం అనుమతించినవాహనాలను మాత్రమే వినియోగిం చాలి. పోలింగ్ కేంద్రాల సమీపంలో ట్రాఫిక్‌కు, ఓటర్ల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు.
ప్రచారాలు వద్దు: ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎలాంటి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదు. ఓటర్లకు డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ వంటి ప్రలో భాలకు పాల్పడ రాదు.పోలీసులకు సహకరించాలి: బందోబస్తులో ఉన్న పోలీసు సిబ్బంది సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి. పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తప్పవు.
ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహ కరించాలి: ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు సంయమనం పాటిస్తూ ఎన్నికల నియమావళిని గౌరవించాలని సూచించారు.
ఎన్నికల్లో గొడవలు, ఘర్షణలు, అల్లర్లకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజా స్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఎన్నికలు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి...

తీసుకోవాలని సూచించారు. ధర్మవరం మున్సి పాలిటీలో ఆదివారం 134 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటర్లకు చేరుకుని ఎన్నికల సామగ్రిని స్వీకరించారు. రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్ దేవరాజ్, ఇతర ఎన్నికల అధికారులు సిబ్బందికి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్‌పోలింగ్‌అధికారులు తమకు కేటాయి ంచినకేంద్రాలకు అవసరమైన సామగ్రిని తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వ హణకు సంబంధించి అధికారులు పలు సూచనలు చేశారు. సామగ్రిని పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.
134 మంది పీఓలు, 134 మంది ఏపీఓలు... ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు 134 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), 134 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు), 536 మంది రిజర్వ్ పోలింగ్ అధికారులు,40మంది మైక్రో అబ్జర్వర్లు, ఆరుగురు సెక్టార్‌అధికారులు,16 మంది రూట్ అధికారులను ఏర్పాటుచేసినట్లు ఆర్వో రాంభూపాల్‌రెడ్డి తెలి పారు. ఎన్నికల సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రా లకుతరలించేందుకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లుపేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, భోజన సదుపా యాలు కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, సుధాకర్ నాయక్, అలివేలమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

– డిఎచ్‌పిఎస్‌పిఎస్ అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు



మడకశిర, అక్టోబర్ 31,మనంన్యూస్: నవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా మడకశిర మండలంలో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీజడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించా ల్సిందిగా డిఎచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు కోరారు. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి (డి.హెచ్.పి.ఎస్.) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.ఆర్. హనుమంతు ప్రజలకు పిలు పునిచ్చారు. ఈ సందర్భంగా మడకశిర మండలం లోని టీడీ పల్లి, ఆమిదాలగొంది గ్రామాల్లో విస్తృతంగా ఆయనఎన్నికల ప్రచారంనిర్వహించారు. వైఎ స్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి గాయత్రి రంగనాథ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని గ్రామ ప్రజలను, ఓటర్లనుకోరారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికికృషిచేసేఅభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ ఎన్నికల్లో మడకశిర నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో వైసీపీజడ్పీటీసీ,ఎంపీటీసీఅభ్యర్థులుగా పోటీచేస్తున్న వారి గెలుపు కోసం డిఎచ్ పిఎస్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు వివరించారు.



ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

గుడిబండ ఎస్సై రమేష్ బాబు



గుడిబండ అక్టోబర్ 31 మనంన్యూస్: ఎన్నికల ప్రవర్తన నియమావలిపై గుడిబండ ఎస్సై రమేష్ బాబు శనివారం కీలక ఆదేశాలు జాలి చేశారు.ఎన్నికల్లో బరిలో ఉన్న అభ్యర్థులు కానీ, ఓటర్లు కానీ ఎన్నికల నిబం ధనలను తప్పకుండా పాటించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఎవరైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని గుడిబండ ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు పోలింగ్ రోజుకు 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాలు ఆపాలని రోడ్‌షో ప్రచారాలను ఉదయం 6 గంటలకు 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం అనుమతులు లేని వాహనాలను ఎన్నికల ప్రచా రంలోవాడరాదని అలాంటివాహనాలకు వివిధపార్టీలజెండాలు కట్టరాదన్నారు. అలాంటి వాహనాలు ఉల్లంఘిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎక్కడ గుంపులు గుంపులుగా ప్రచారం చేయరాదని మండలంలో 144సెక్షన్‌అమలుఉన్నందునగుంపులుగా గుమి గూడ రాదని హెచ్చరించారు.

కులమతాలకు అతీతంగా ఘనంగా దర్గా షర్మస్త్ వలి ఉరుసు

బొమ్మనహాల్ అక్టోబరు 31 మనంన్యూస్: మండలం దర్గా హోన్నూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజరత్ షర్మస్త్ వలి దర్గా ఉరుసు ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. కులమతా లకు అతీతంగా నిర్వహించిన ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున గుర్రం సవారీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హోన్నళ్లి గ్రామం నుంచి సంప్రదాయబద్ధంగా ప్రారంభమైన గుర్రం సవారీ దర్గా హోన్నూరు గ్రామానికి చేరుకుంది.



అనంతరం దర్గా వద్ద పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు.ఈ ఉరుసు వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి దర్గాను దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దర్గా పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. కులమతాలకు అతీతంగా భక్తులు ఐక్యత, సోదరభావంతో ఉత్సవాల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. సీఐ నాయకత్వంలో మండల ఎస్సై నభీరసూల్ తన సిబ్బందితో కలిసి దర్గా పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. పోలీసుల పర్యవేక్షణలో ఉరుసు వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కూటమి అభ్యర్థులకు ఓటు వేయండి

ప్రచార పర్వంలో టిడిపి ఎంపీపీ అభ్యర్థి నీరు గంటి చంద్రశేఖర్..



సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 31 మనంన్యూస్ : గత రెండున్నర ఏళ్ల కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం చూసి జరగబోవు ఎం పీటీసీ జెడ్పిసి ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని సోమందేపల్లి పట్టణ ఐదవ ఎంపిటిసి, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని సాయి నగర్ లో నీరుగంటి చంద్రశేఖర్ దంపతులు ప్రతి ఇంటి తలుపు తట్టి, అవ్వ తాత అక్క మామ అన్న తమ్ముడు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అభివృద్ధి జరగాలంటే మీ ప్రాంత అభివృద్ధి మా బుజ స్కందాలపై ఉంది. వచ్చే మూడేళ్లలో అన్ని రంగాలలో మన ప్రాంతం మన ఏరియా మన వీధి అని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మీ మద్దతు మాకు కావాలని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అభివృద్ధికి చిరునామా టిడిపి అన్నారు. వైశ్యామ్యాలు మరిచి మన గ్రామాన్నిమనమే స్వయంగాభావితరాల పిల్లలకుబంగారు భవిష్యత్తు అందించ రీతిలోతీర్చిదిద్దామనిపిలుపునిచ్చారు. ప్రచారప్రవంలోస్థానికటిడిపి నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రచారంలో దుమ్ములేపుతున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

– కోటపల్లి టీడీపీ ఎంపీటీసీ కొర్ర మల్లీశ్వరి విజయం తథ్యం



తనకళ్ళు, అక్టోబర్ 31 మనంన్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా పాటిస్తోందని, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు బలుగు బలహీనవర్గాల కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని దగ్గరలో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పార్టీకి ప్రజలు సహకారం కావాలని ఎంపీటీసీ అభ్యర్థి కొర్ర మల్లేశ్వరి, జడ్పీటీసీ మండల అభ్యర్థి భూక్యా హరినాయక్ బీమ్లా నాయక్ తండా, పిల్లిగుంట్ల తండా, అద్దానం పల్లిలో ఇంటిఇంటికి వెళ్లి టీడీపీ అభ్యర్థులును గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు,మాజీ మార్కెట్ యర్డు చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటమల్లు నాయుడు, పనికర్ రెడ్డి, రామూర్తి, చంద్రబాబునాయుడు, కొర్ర నాగభూషన్ నాయక్,ఈశ్వర్ నాయక్ యువనాయకులు వినోద్, సోముశేఖర్ నాయుడు, టి. నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో దూసుకుపోతున్న పందిపర్తి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి..



సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 31 మనంన్యూస్ :
సార్వత్రిక ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో మండలంలోని పందిపర్తి ఎంపిటిసి అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పంచాయతీ వరిధిలోని మంచి పల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో స్థానిక తెలుగుదేశం నాయకులు కురుబ భాను, మాజీ ఎంపిటిసి నరసింహమూర్తి, జెడ్పిటిసి అభ్యర్థి జయంతి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ఊర్లో అభ్యర్థించారు. కూటమి రెండున్నర ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థులకు మంచేపల్లి బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రచార పర్వంలో పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పందిపర్తి టిడిపి దే అని గ్రామస్తులు బాహాటంగా పేర్కొంటున్నారు. బ్రాహ్మణపల్లికి చెందిన ఇర్ఫాన్, మాజీ కో ఆప్షన్ నెంబర్ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, స్థానిక పందిపర్తి మండల నాయకులు ప్రచార పర్వంలో పాల్గొన్నారు.



వైకాపాకు ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తాం



గుడిబండ అక్టోబర్ 31 మనంన్యూస్ : స్థానిక ఎన్నికల్లో వైకాపాకు గుడిబండ మండలంలో ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని గుడిబండ వైకాపా నాయకులు పేర్కొన్నారు.శనివారం గుడిబండ మండలం కుగిరిన పాలెంలో జడ్పిటిసి అభ్యర్థి భాగ్యమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి ఈరన్నలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వీరిద్దరి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. సింగేపల్లి, మోపుదుగుండు, ఎస్ ఆర్ హట్టి గ్రామాల్లో వైకాపా నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, మాజీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్, అశ్వత్ నారాయణ మండల కన్వీనర్ డి యల్ గౌడ్ మాజీ ఎంపీటీసీ పాతలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కోసం గెలిపించండి

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా: టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి బుల్లె రేణుక



గార్లదిన్నె అక్టోబర్ 31 మనంన్యూస్ : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎంపీటీసీగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేసి చూపిస్తానని గార్లదిన్నె టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి బుల్లె రేణుక ప్రజలను కోరారు.గార్లదిన్నె మండల కేంద్రంలో శనివారం జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజు భార్య , నాగరాజు గెలుపు కోసం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ జడ్పిటిసిఅభ్యర్థి గంజే నాగరాజును ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి బుల్లే రేణుక మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.కూటమిప్రభుత్వసహకారంతోగ్రామానికిమరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో సేవ చేసే అవకాశం కల్పించాలని బుల్లె రేణుక విజ్ఞప్తి చేశారు.



ఇంద్ర నగర్‌లో వైసీపీ శ్రేణులు విస్తృత ప్రచారం

– 3వ వైసిపి ఎంపిటిసి అభ్యర్థికి బ్రహ్మరథం..



సోమందేపల్లి అక్టోబర్ 31 మనంన్యూస్ : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా జరగనున్న ఎంపీటీసీ ఎన్నికలలో సోమందేపల్లి మూడవ ఎంపిటిసి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నారు. వైకాపా సీనియర్ నేతలు,తన భుజ స్కందాలపై అభ్యర్థి విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. శనివారం గ్రామంలో జరిగిన ప్రచార పర్వంలో మహిళలు పెద్దఎత్తున వారికిస్వాగతం పలికి వైసిపి అభ్యర్థికి మద్దతుగా జేజేలుపలికారు. 2029ఎన్నికలలో జగన్‌ముఖ్యమంత్రి అవుతారని, అదే సందర్భంలో అత్యధిక ఎంపిటిసి స్థానాలు మండలంలో కైవసం చేసుకుని జడ్పిటిసిఎంపిపి వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు. ప్రచార పర్వంలో కృష్ణారెడ్డి కుమారుడు పురుషోత్తం రెడ్డిశివప్రసాద్,గూడూర్ రమేష్, యాదవ్, మురళి,భాస్కర్,రామంజి, నరసింహ, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి పాతూరు ఆంజనేయ స్వామి గుడి దగ్గర వైఎస్ఆర్సిపి విస్తృత ఎన్నికల ప్రచారం



సోమందపల్లి అక్టోబర్ 31 మనంన్యూస్: సోమందపల్లి మండల కేంద్రంలోని శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి రామక్క నాగభూషణ్ రెడ్డి ఎంపీపీ అభ్యర్థిగోవిందమ్మ గారి శ్రీనివాసులు పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లనుకలిశారు ఈసందర్భంగా ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిప్రజలనుకోరారుగాజులసంజీవరాయుడు హనుమం తరాయుడు పృథ్వి వడ్డే మారుతి నీరు గంటిఅంజి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

హలుకూరు కాంతరాజును ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించండి

– కుంచిటిగర సంఘం అధ్యక్షుడు అనంతరాజు



అమరాపురం, అక్టోబర్ 31,మనంన్యూస్: అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకురు కాంతరాజును ప్రతి ఒక్కరుఆదరించిఅఖండ మెజార్టీతో గెలిపించాలిందిగా మడకశిర నియోజక వర్గం కుంచిటిగర సంఘం అధ్యక్షుడు బి.అనంతరాజు కోరారు. ఇదేనెల 5 న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా వైసీపీ ఆధ్వర్యంలో శనివారం బసవనపల్లి, ఆలదపల్లి పంచాయతీల గ్రామాలలో జడ్పీటీసీఅభ్యర్థికాంతరాజుతో పాటు అనంతరాజు, వైసీపీ సంయుక్తకార్యదర్శి ఎం. వాగేష్ తదితరులు, ఎంపీటీసీ అభ్యర్థులు, జగనన్న సైనికులు, అభిమానులు భారీ ఎత్తున మహిళలతో కలసి ఇంటింటా వైసీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరాజు మాట్లాడుతూ మంచికి మారుపేరు, కష్టమంటే కనికరిస్తూ, సమాజ సేవకుడు, అందరి వాడు హలుకురు కాంతారాజుతో పాటు, ఎంపీటీసీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు తమ పవిత్రమైన ఓటువేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. మాజీ సర్పంచు ఎం. వాగేష్ మాట్లాడుతూ వైసీపీ కష్టకాలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమరాపురం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా జగనన్న ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలిచిన హలుకురు కాంతరాజు విజయంతో అమరాపురం మండలం అన్నివిధాలుగా అభివృద్ధిని చేసి చూపిస్తామని ఆయన తెలిపారు.కావున ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా యువత, మహిళలు, ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు తమ ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపాంచాల్సిందిగా వాగేష్ కోరారు. జడ్పీటీసీ అభ్యర్థి కాంతరాజు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీవెనలతో నేను అమరాపురం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున తనతో పాటు, ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థుల



ఫ్యాన్ గుర్తుకు తమ విలువైన ఓటును వేసి వేయించి ప్రజాసేవచేసే భాగ్యం కల్పించాల్సిందిగా కాంతరాజుప్రజలనుఅభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థులు,వైసీపీ మండల కన్వీనర్ త్రిలోక్,మాజీఎంపీటీసీక్రిష్ణరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,జగనన్న సైనికులు, భారీ ఎత్తున మహిళలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



విద్యార్థినిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

– రాష్ట్రంలో మహిళా విద్యార్థులకు రక్షణ కరువైంది: ఈఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర

ధర్మవరం అక్టోబర్ 31, మనంన్యూస్ : రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడిన దుండగులనుకఠినంగా శిక్షించాలని పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. తరగతి గదిలోకి ప్రవేశించి రంపంతో విద్యార్థినిపై దాడి చేయడం దారుణమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థినులకు రక్షణ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పాఠశాలకు సమీపంలోనే పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం ఉన్నప్పటికీ ఇలాంటి ఘటన జరగడం ఆందోళనకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఘటనపై విచారణ జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి అండగా నిలవాలని, రాష్ట్రంలోని మహిళా విద్యార్థినులకు రక్షణ కల్పించాలని డిమాండ్



చేశారు. విద్యార్థినిపై దాడి ఘటనపై మహిళా హోంమంత్రి స్పందించకపోవడం దారుణమని మంజుల నరేంద్ర పేర్కొన్నారు.విద్యార్థినిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి.... యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ డిమాండ్ రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్ డిమాండ్ చేశారు.తరగతి గదిలోకి ప్రవేశించి రంపంతో విద్యార్థినిపైదాడిచేయడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనికోరారు. విద్యార్థినులకు పాఠశాలల్లో భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ ఘటనను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు అమర్ నారాయణరెడ్డి, నాగేంద్రమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వరకుమారి, ధర్మవరం డివిజన్ నాయకులు ఆంజనేయులు, జింక హరికృష్ణ, రామాంజనేయులు, వెంకట కిషోర్, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, సకల చంద్రశేఖర్, సురేష్, ప్రదీప్, సాయి గణేష్, రవిశేఖర్, నాగిరెడ్డి, ఆదిశేషయ్య తదితరులు ఖండించారు.

ఎన్నికల నిబంధనలను పాటించండి

▪ ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సహకరించండి ▪ అర్బన్ సీఐ శివరాముడు

మడకశిర, అక్టోబర్ 31,మనంన్యూస్: అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రతి ఒక్కరు తుచా తప్పకుండా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా మడకశిర అర్బన్ సీఐ జి. శివరాముడు తెలిపారు. నేడు ఆదివారం మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగేందుకు అవకాశం లేకుండా గట్టి పోలిసు బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మండల మంత144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్, ఎంసీసీ అమలులో ఉన్నందున ఎవరూ కూడా గుంపులుగా గుమిగూడరాదన్నారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు మినహా ఇతరులు పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలోకి రాకూడదన్నారు.పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ఇతరులు ఎవరు కూడా ఓటర్ స్లిప్పులు పంచుట నిషేదించినట్లు ఆయన తెలిపారు.తమ ఓటు వేసిన వెంటనే ఓటర్లు తమ ఇళ్లకు వెళ్ళాలన్నారు ,100 మీటర్ల పరిధిలో ఎవరూ కూడా గుమికూడరాదన్నారు.పోటీ చేసే అభ్యర్థి లేదా చీఫ్ ఏజెంట్‌కు మాత్రమే నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతి ఉంటుందన్నారు .వారు కూడా ఒకేసారి ఒక్కరు మాత్రమే వచ్చి, అవసరమైన పరిశీలన అనంతరం వెళ్లిపోవాలన్నారు.పోలింగ్ స్టేషన్‌లోకి ప్రజలు ఎవ్వరు కూడా మొబైల్ ఫోన్ తీసుకొని రాకూడదన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ఎటువంటి ప్రచారాలు ,పార్టీకి చెందిన గుర్తులు,కండువాలు ప్రదర్శించుట నిషేదించడం జరిగిందన్నారు. సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఓటర్లను ఓటు వేయడానికి అనుమతిస్తామన్నారు. కావున ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు మేరకు తమ ఓటు హక్కును వినియోగించుకుని సజావుగా పోలింగ్ జరిగేందుకు అందరు తమ వంతు బాధ్యతగా సకరించాల్సిందిగా అర్బన్ సీఐ జి. శివరాముడు కోరారు.



నువ్వు గెలుస్తావు నాగరాజు.. మా ఆశీస్సులు నీకే..!



గార్లదిన్నె అక్టోబర్ 31 మనంన్యూస్ :
స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం తరఫున జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న గంజే నాగరాజు గార్లదిన్నె మండలంలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం మూడో రోజు బుదేడు, కృష్ణాపురం గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థి కోడివెండ్ల నాగేశ్వరితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.



ప్రతి గడప వద్ద ఆత్మీయ పలకరింపు..! ఎన్నికల ప్రచారంలో గంజే నాగరాజు వ్యవహరించిన తీరు గ్రామస్తులను ఆకట్టుకుంది. కేవలం ఓట్లు అభ్యర్థించడానికే పరిమితంకాకుండా ప్రతిఇంటిగడప వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.“అన్నా బాగున్నావా.. చెల్లెమ్మ ఎలా ఉన్నావు.. చంద్రన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. తాతా, అవ్వా.. ఈరోజు పింఛన్ అందుకున్నారా.. పాపా, ఎక్కడ చదువుతున్నావ్?” అంటూ చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మాట్లాడారు. దీంతో గ్రామస్తులతో మమేకమవుతూ అందరినీ తన ఆత్మబంధువులుగా భావించే విధంగా ప్రచారం కొనసాగించారు.

నాయకులు, కార్యకర్తలు, మహిళల ఘన స్వాగతం...
బుదేడు, కృష్ణాపురం గ్రామాల్లో గంజే నాగరాజు పర్యటనకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. పలువురు మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయనను ఆశీర్వదిస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. “నువ్వు గెలుస్తావు నాగరాజు.. మా ఆశీస్సులు నీకే” అంటూ గ్రామస్తులు ఆత్మీయంగా పలకరించడం ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలతో పాటు పార్టీ శ్రేణులు కూడా ప్రచారంలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు కోరారు.

చంద్రబాబు పాలన.. సంక్షేమ పథకాలపై ప్రస్తావన... ఈ సందర్భంగా గంజే నాగరాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసే దిశగా చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం

- అన్నా బాగున్నావా.. చెల్లెమ్మ ఎలా ఉన్నావు.. అంటూ ప్రతి గడపకు జడ్పీ చైర్మన్ అభ్యర్థి
- బుదేడు, కృష్ణాపురం గ్రామాల్లో మూడో రోజు విస్తృత ప్రచారం..
- కూటమి జడ్పీ చైర్మన్ అభ్యర్థి గంజే నాగరాజుకు జన నీరాజనం..
- టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళల ఘన స్వాగతం.. ప్రతి గడప వద్ద ఆత్మీయ పలకరింపులు

ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. పింఛన్ల పంపిణీ, మహిళలసంక్షేమం, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు గుర్తు చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరడం, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం స్థానిక ప్రజా ప్రతినిధుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

స్థానిక సంస్థలతో గ్రామాల అభివృద్ధి... గ్రామాల అభివృద్ధికి స్థానిక సంస్థలు కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని గంజే నాగరాజు వివరించారు. కూటమి ప్రభుత్వ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి...



జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల తరఫున బరిలో ఉన్న తనతో పాటు ఎంపీటీసీ అభ్యర్థి కోడివెండ్ల నాగేశ్వరిని ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గంజే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ప్రజలఆశీస్సులు,నాయకులు,కార్యకర్తల సహకా రంతో గ్రామాలఅభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.మొత్తంగా బుదేడు, కృష్ణాపురం గ్రామాల్లో సాగిన మూడోరోజుప్రచారంలో పార్టీ శ్రేణుల స్వాగతాలు, మహిళల ఆత్మీయ పలకరింపులు, గ్రామస్తులతో గంజే నాగరాజు జరిపిన సంభాషణలు ప్రచార కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచాయి. కార్యక్రమంలో ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ పాండు, వెంకట రామిరెడ్డి ,బ్యాళ్ల నాగేంద్ర, బండి పరుశురాం, పాల్గొన్నారు.



విద్యార్థినిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన ప్రైవేట్ పాఠశాలల సంఘం..

ధర్మవరం అక్టోబర్ 31, మనం న్యూస్ :
రాప్తాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిపై జరిగిన హత్యాయత్నాన్ని అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై సంఘం నాయకులు తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.విద్యార్థుల్లో పెరుగుతున్న హింసాత్మక ధోరణులు ఆందోళన కలిగిస్తున్నాయని,విద్యాసంస్థలు,తల్లిదండ్రులు విద్యార్థుల్లో నైతికవిలువలు,క్రమశిక్షణ,మానవీ యతను



పెంపొందించాలని సూచించారు. విద్యార్థి నుల భద్రతకు ప్రభుత్వం, విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని, బాధిత విద్యార్థినికి మెరుగైన వైద్యం, రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా పాఠశాలల్లో భద్రతను పటిష్టం చేయాలని కోరారు.సంఘం అధ్యక్షుడు ఏ. గోపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.రమణరెడ్డి, గౌరవసలహాదారు కె. రామాంజనేయులు,కోశాధికారి రామచంద్ర, ఉపాధ్యక్షుడు ఎస్. రాఘవేంద్ర, నగర అధ్యక్షుడు జి. భాస్కర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి కె. విజయ్ కుమార్ ఘటనను తీవ్రంగా ఖండించారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

- ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సనపలో ప్రచారం
- టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం



ఆత్మకూరు అక్టోబర్ 31 మనం న్యూస్ :
సనప గ్రామంలో అభివృద్ధి చేశాం ఆలోచించి టిడిపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విజ్ఞప్తి చేశారు శనివారం మండల పరిధిలోని సనప గ్రామంలో స్థానిక ఎన్నికలలో భాగంగా టిడిపి నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హాజరయ్యారు స్థానిక నాయకులు గజమాలతో వారిని సత్కరించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా పర్యటిస్తూ ప్రచారం చేశారు ఆత్మకూరు మండల జడ్పిటిసి అభ్యర్థి బండి భారతి సనప ఎంపీటీసీ అభ్యర్థి పోతలయ్య మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనప గ్రామంలో కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చామని తెలియజేశారు వైసీపీ పార్టీ పాలనలో వారు చేసిన అరాచకాలను ప్రజలు గుర్తుచేసుకొని ఆలోచించి ఓటెయ్యాలని సూచించారు ఏ సమస్య వచ్చినా సనప గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు పరిటాల కుటుంబం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు టిడిపి నాయకులందరూ సమన్వయంతో పనిచేసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి విజయం తో రావాలని పిలుపునిచ్చారు అనంతరం ఎంపీ పార్థసారథి ఆత్మకూరు కుర్లపల్లిలో పర్యటించారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి కాంత వేపచెర్ల అంజి బండి పరశురాం శశాంక్ చౌదరి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



ముష్టికోవెలలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారం



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 31 మనంన్యూస్ : స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పిటిసి ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముష్టికోవెల గ్రామంలో శనివారము ముష్టికోవెల ఎంపీటీసీ అభ్యర్థిని బూడిద నాగలక్ష్మి టిడిపి స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముష్టి కోవెల గ్రామంలో ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలను ఓటర్లను కలుచుకుని తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని ఓట్లను అభ్యసించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం కల్పించండి.. మరింత సేవ చేస్తా...!

పోతుకుంటలో బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజు ప్రచారం

ధర్మవరం అక్టోబర్ 31, మనం న్యూస్ : మండలంలోని పోతుకుంట బీసీ కాలనీలో ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థి అంగజాల రాజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి తరఫున జడ్పీటీసీ అభ్యర్థి భీమనేని శ్వేతతో కలిసి ఓటర్లను కలుసుకున్నారు. కమలంగుర్తుకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అంగజాల రాజు మాట్లాడుతూ.. గతంలో తన భార్య అంగజాల నాగవేణి సర్పంచ్‌గా ఉన్న సమయంలో పోతుకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గ్రామ ప్రజలకు మరింత సేవ చేసేందుకు మరో అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల ఆదరణతో విజయం సాధించి గ్రామఅభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపి ఎంపిటిసిలదే విజయం..

ప్రచార పర్వంలో ఎంపిటిసి అభ్యర్థి తలారి గౌతమి రాము



సోమందేపల్లి అక్టోబర్ 31 మనంన్యూస్ : ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో సోముందేపల్లి మండలంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని ఎంపీటీసీ అభ్యర్థి తలారి గౌతమి రాముపేర్కొన్నారు. శనివారం సుద్దుకుంటపల్లి కేతగాని చెరువు విస్తృతంగా ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ను కలిసి వైసిపి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. గత ఐదేళ్ల జగన్ పాలలో ప్రతి ఇంటికి వైసిపి పార్టీ చేకూర్చిన లబ్ధిని వారికి వివరించారు. కూటమిపాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు అక్రమాలు ప్రజలు గమనించాలన్నారు. తమ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో సజ్జరాయప్ప మాజీ సర్పంచ్ రామంజి నరసింహులు లక్ష్మీనారాయణ హనుమంతు గోపాల్ హరి జయచంద్ర రెడ్డి నాగరాజు మురళి వైకాపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

వైఎస్ఆర్సిపి నాయకుడు జయరాం రెడ్డి మృతికి పలువురు నేతల నివాళులు

లేపాక్షి, అక్టోబర్ 31, మనంన్యూస్: లేపాక్షి మండలం కంచసముద్రం పంచాయతీ పరిధిలోని మామిడామాకుల పల్లికి చెందిన వైఎస్ఆర్సిపి నాయ కుడు జయరాం రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న వైఎస్ ఆర్సిపి నాయకులు ఆయన భౌతికకా యానికి పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, జిల్లాఅధికార ప్రతినిధిఅంజన్రెడ్డి,మాజీ సర్పంచ్ ఆదినారాయణ, మాధవరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆన్సర్, గాలిబీపల్లి శ్రీనివాసులు, మహబూబ్ భాష తదితరులు పాల్గొని జయరాం రెడ్డికి నివాళులర్పించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అనంతపురం, అక్టోబర్ 31 మనంన్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి విద్యా మందిరం వారితో కలిసి నగదు ఆర్థిక సహాయం, ట్రస్ట్ ద్వారా రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను చైర్పర్సన్ నిర్మలమురళి అందజేశారు. రేణుకాకు వారి భర్త అనారోగ్య పరిస్థితి వల్ల ఇబ్బంది పడుతున్నారని, ఆమెకు సరస్వతీ విద్యా మందిరంలోని ఆచార్యులు, మాతాజీలు కలిసి కొంత ధనం, ట్రస్ట్ ద్వారా రెండు నెలలకు సరిపడా 34 రకాల నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న వారికి స్నేహితులు,బంధువులు, తెలిసినవారు చేతనైనంత సహాయం చేయాలన్నారు. చేయి చేయి కలిస్తే వారికి ఒక చేయూత అవుతుందన్నారు. కష్టం ఏ ఇంటికి ఏరూపంలో అయినా రావచ్చు.. అలాంటి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోకుండా వీలున్నంత సహాయం అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణంతో మెలగాలని కోరారు. మన ఇంటిలో ఉన్న చిన్న పిల్లలకు చిన్నప్పటి నుంచి ఇతరులకు సేవా సహాయం చేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆచార్యులు, మాతాజీలు తదితరులు పాల్గొన్నారు



ఇంటి బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి.. సేవకుడిగా మీ ముందుంటా

– ప్రజల ఆదరణ కోరిన వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి



పెనుకొండ అక్టోబర్ 31 మనంన్యూస్ : మండలంలోని వెంకటగిరిపాళ్యం, చంద్రగిరి గ్రామాలలో వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థులు నిర్మల, నాగలక్ష్మమ్మ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. పెనుకొండ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా తొలిసారిగా మీ ముందుకు వచ్చానని, తనను రాజకీయ నాయకుడిగా కాకుండా మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలు తనపై చూపించే అభిమానానికి, నమ్మకానికి ప్రతిఫలంగా ఒక సేవకుడిగా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అమలు చేసిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, ఉచిత పంటలబీమా, నాడు-నేడు, గ్రామ సచివాలయాలు తదితర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పేద విద్యార్థుల చదువు, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, పేద కుటుంబాల అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు.మీ ఇంటి బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ సమస్యల్లో తోడుగా ఉంటూ, మీకు సేవ చేసే సేవకుడిగా మీ ముందుంటా అని ప్రజ లను కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆదరించి గెలిపించండి

■ జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప ఎంపీటీసీల గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం ■ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



మడకశిర, అక్టోబర్ 31,మనంన్యూస్: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థు లనుఆదరించిఅఖండ మెజార్టీతో గెలిపించా ల్సిందిగా ఎమ్మెల్యే, టీడీపి జిల్లా కన్వీనర్ ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు కోరారు.ఈ ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప, ఎంపీటీసీ అభ్యర్థులు విజయం కోసం శనివారం వారు కూటమి టీడీపి శ్రేణులతో కలసి మడకశిర మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని అమిదా లగొంది, బుళ్ళసముద్రం, సి.కొడిగెపల్లి ,చందకచెర్ల, చిత్రం, గంగులవాయిపాళ్యం ,గోవిందాపురం, గౌడనహళ్లి, హరేసముద్రం,కె.గుండుమల,కదిరేపల్లి, కల్లుమర్రి, మనుర్, మెళవాయి, ఆర్. అనంతపురం, వైబి హళ్లి గ్రామాల్లో కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజార్టీ తో గెలిపిం చాల్సిందిగా వారు కోరారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు,





కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం, ప్రజల ఆదరణ ఎంతో సంతోషశీ నింపాయని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు తెలిపారు.కూటమి ఐక్యతతో గ్రామాల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యంగాపాటు పడుతమన్నారు.కూటమి అభ్యర్థు లను ఆశీర్వదించి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యేరాజు కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి టీడీపిజడ్పీటీసీఅభ్యర్థిగుండుమలచంద్రప్ప, ఎంపీటీసీ అభ్యర్థులు, టీడీపి మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

పది విద్యార్థినిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



అనంతపురం, అక్టోబర్ 31 మనంన్యూస్ : అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిపై దుండగులు దాడి చేయడం చాలా బాధాకరమని బీసీవై విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిపై తరగతి గదిలోకి దుం డగులు ప్రవేశించి చెక్క మొద్దులు కోసే మిషన్ (రంపం)తో దాడికి పాల్పడ్డారంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిం దన్నారు. కనీసం చదువుకుంటున్న విద్యార్థినులకు రక్షణ లేకుండా ఉందంటే, తక్షణమే ఈ సం ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థినీలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్చేశారు.ప్రభుత్వ పాఠశాలలకే వెళ్లి విద్యార్థులపై దాడులు, హత్యలు, అత్యాచా రాలు చేస్తుంటే, ఈ రాష్ట్రంలో ఒక మహిళ హోం మినిస్టర్ ఉన్నా స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు కూతవేటకు దూరంలోనే పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయం

- రాష్ట్రంలో మహిళా విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు రాజీనామా చేయాలి
- బీసీవై విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్

ఉన్నప్పటికీ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. తక్షణమే ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటూ.. ఆ విద్యార్థినిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేప ట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలుగుదేశం యువనేత ఆకస్మిక మృతి : కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సవిత

సోమందేపల్లి. అక్టోబర్ 31 మనంన్యూస్ : మండల పరిధిలోని చల్లపల్లి గ్రామానికి చెందిన దళిత యువనేత హనుమంతరాయుడు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందిన ఘటన గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ శనివారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువనేత హనుమంత రాయుడు చనిపోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు, హనుమంత రాయుడు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి మంచి పట్టున్న నాయకుడని ప్రస్తుత స్థానిక సంస్థల సమయంలో ఆయన మరణించడం పార్టీకి తీరనిలోటని, కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్,



రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, జడ్పిటిసి అభ్యర్థి జయంతి సిద్ద లింగప్ప, మాజీ జెడ్పిటిసి రామకృష్ణ, సంజీవరెడ్డి, తదితర దళిత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రొళ్ల 2 బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించండి

– బీజేపీ సీనియర్ నాయకుడు రవిభూషణ్



రొళ్ల, అక్టోబర్ 31,మనంన్యూస్: ఇదేనెల 5న గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా రొళ్ల 2 బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి డి. హనుమంతరాయుడు వారి కమలం గుర్తుకు తమ విలువైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా రొళ్ల మండలం బీజేపీ సీనియర్ నాయకుడు ఎస్. రవిభూషణ్ కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రొళ్ల మండలం,రొళ్ల 2 ఎంపీటీసీ నియోజకవర్గం పరిధిలోని రొళ్ల గొల్లహట్టి, గొల్ల హట్టి, తండా,రొళ్ల వడ్రహట్టిలలో ఎంపీటీసీ అభ్యర్థి హనుమంతరాయుడుతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు తమ ఓటు వేసి వేయించి గెలిపించాల్సిందిగా వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

ధర్మవరం అక్టోబర్ 31 మనంన్యూస్ : మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేష్ తెలిపారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నవంబరు 1వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచిసాయంత్రం 5గంటలవరకుధర్మవరంమండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్‌సిబ్బందిగానియమితులైనఉద్యోగులందరూఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఇంటింటా ప్రచారంతో దూసుకెళ్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని శ్యామల చలపతి

– ప్రచారంలో పాల్గొన్న యువ నాయకుడు ఎం.వినయ్ ప్రతాప్



లేపాక్షి, అక్టోబర్ 31, మనంన్యూస్: లేపాక్షి ఒకటవ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థిని ఎం. శ్యామల చలపతి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను పలకరిస్తూ మద్దతు కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, తమకు ఒక అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని హామీ ఇస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి ఎం. శ్యామల చలపతితో పాటు లేపాక్షి వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ఎం. వినయ్ ప్రతాప్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చేది నేడే!

- నేడు ధర్మవరం పురపాలక ఎన్నికలు
- ఓటరు తీర్పుపై అభ్యర్థుల ఉత్కంఠ
- ఆరు రోజుల పాటు విస్తృతంగా ప్రచారం
- పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసిన అధికారులు



ధర్మవరం, అక్టోబర్ 31 (మనంన్యూస్): ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించే ఓటరు తీర్పు వెలువడే రోజు రానే వచ్చింది. నేడు జరిగే పురపాలక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.తెలుగుదేశం, బీజేపీ, జనసేన, వైఎస్సార్‌సీపీ, సీపీఐతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల దాఖలు నుంచి ప్రచారం ముగిసేవరకు అభ్యర్థులు గడపగడపకు తిరుగుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆరు రోజుల పాటు విస్తృతంగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు ఇప్పుడు ఓటరు తీర్పుకోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ధర్మవరం మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ పదవికి ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి ఎనిమిది మంది పోటీలో ఉన్నారు. అదేవిధంగా 48 వార్డుల్లో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతో కలిపి మొత్తం 158 మంది ఎన్నికల బరిలో నిలిచారు.మొత్తం134 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,06,250 మంది ఓటర్లుఉన్నట్లుసమాచారం.వీరిలో 52,310 మంది పురుషులు, 53,926 మంది మహిళలు, 14 మంది ఇతర ఓటర్లు ఉన్నారు.ఎన్నికల ప్రచారంలో అలుపెరగకుండాశ్రమించినఅభ్యర్థులందరూ ఇప్పుడు ఓటరుతీర్పుపైనే ఆశలు పెట్టుకున్నారు. ఓటర్లు వేసే ఒక్కో ఓటు అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనుంది.దీంతోధర్మవరం మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



గుడిబండ కూటమి టీడీపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించండి

– టీడీపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



మడకశిర, అక్టోబర్ 31,మనంన్యూస్: ఇదే నెల 5 న జరగనున్న జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా గుడిబండ కూటమి టీడీపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి శ్రీమతి లక్ష్మీదేవమ్మతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి కోరారు. జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ శ్రీనివాస్ మూర్తితో పాటు, గుడిబండ మాజీ ఎంపీపీ దాసరపల్లి సన్నీరప్ప, టీడీపి రైతు రాష్ట్రఅధికార ప్రతినిధి జడ్పీటీసీ అభ్యర్థి తనయుడు కెఎన్ పల్లి సురేష్, ఎంపీటీసీ అభ్యర్థులు తదితరులు కలసి శనివారం మండలంలోని కరికెర, కెఎన్ పల్లి పంచాయతీ గ్రామాలలో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల ప్రజలలకు ప్రభుత్వ సంక్షేమ పలాలను అందిస్తూ, అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న విషయం తెల్సిం దేనన్నారు. కరుడుగట్టిన టీడీపి అభిమాని, అందరివాడు, సౌమ్యుడు కెఎన్ పల్లి సురేష్ మాతృ మూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మ జడ్పీటీసీ అభ్యర్థిగా, అదేవిదంగా ఎంపీటీసీ సైకిల్ గుర్తుకు తమ విలువైన ఓటువేసివేయించిఅఖండ మెజార్టీతో గెలిపించి ప్రజాసేవ చేసేభాగ్యం కల్పిం చాల్సిందిగాశ్రీనివాస్‌మూర్తిప్రజలను అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.









ఘనంగా భరత్ వివాహ రిసెప్షన్..!



అనంతపురం అక్టోబర్ 31 మనంన్యూస్ : మనం దినపత్రిక గుత్తి మండలం పాత్రికేయుడు భరత్ వివాహ రిసెప్షన్ వేడుకలు శనివారం అనంతపురం నగరంలోని అంబేద్కర్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పాత్రికేయులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అనంతపురం విలేకరి కొత్తూరు లక్ష్మీనారాయణ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మనం దినపత్రిక అనంతపురం మేనేజర్ రవి తరఫున వధూవరులకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల జీవితంఆనందం, అనురాగం, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. గుత్తి మండలం పాత కొత్తపేట గ్రామానికి చెందిన నగదాని చంద్రశేఖర్, నగదాని సులోచన దంపతుల కుమారుడు భరత్‌కు అనంతపురం నగరంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సాకే వెంకటేష్ సాకే లక్ష్మీదేవి దంపతుల కుమార్తె స్వప్న తో కొత్తపేట గ్రామంలో అక్టోబర్ 30వ తేదీ ఘనంగా జరిగింది. రిసెప్షన్ శనివారం అనంతపురం అంబేద్కర్ నగర్లో నిర్వహించారు.

- అనంతపురం అంబేద్కర్ నగర్‌లో వైభవంగా వేడుకలు
- వధూవరులను ఆశీర్వదించిన అనంతపురం విలేకరి లక్ష్మీనారాయణ
- మేనేజర్ రవి తరఫున శుభాకాంక్షలు

మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాం



- జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు ముందుకు వచ్చి తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్
- అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్

అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 31మనంన్యూస్ : మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ స్పష్టం చేశారు.అనంతపురం నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో శనివారం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఇందులోభాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీసీటీవీల ద్వారా డిస్ట్రిబ్యూషన్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 6 లొకేషన్లలో దాదాపు 6,000 మంది పోలింగ్ సిబ్బందికి మొదటి మరియు రెండవ విడత శిక్షణ విజయవంతంగా పూర్తి చేయబడిందన్నారు. ఆదివారం జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు ప్రస్తుతం వేగంగాజరుగుతున్నాయన్నారు. తాడిపత్రిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని, అలాగే జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు డిస్ట్రిబ్యూషన్ ప్రాం తాలను కూడా సందర్శించి ఏర్పాట్లను పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తు తానికి జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ అంతా కూడా 4 గంటల లోపు పూర్తిగా ముగియనుందని, దీనికి తగిన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేయడం జరిగిందన్నారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సీసీ (సీసీ) కెమెరాలను ఏర్పాటు చేసి, ఆ కనెక్షన్లను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు మరియు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించడం జరిగిందన్నారు. పోలింగ్ సామగ్రిని కిట్ల రూపంలో సిద్ధం చేసి, ఏ పోలింగ్ స్టేషన్‌కు ఏయే మెటీరియల్ కావాలో ఆయా కిట్లను నేడు పంపిణీ చేస్తున్నామన్నారు.ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ 80 శాతానికి పైగా పోలింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయడం జరిగిందని, అలాగే దానికి సంబం ధించిన వాహనాలు, ఇతర యంత్ర సామగ్రిని కూడా సమకూర్చడం జరిగిందనీ, రిటర్నింగ్ ఆఫీసర్లు మరియు జోనల్ ఆఫీసర్లు కూడా విధులకు హాజరయ్యా రన్నారు. ఎన్నికల రోజున ఓటర్లు ఇబ్బంది పడకుండా ఉండేందుకు బేసిక్ ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందని, ఎన్నికల సమయంలో లిక్కర్ దుకాణాలు మరియు ఇతర అవుట్లెట్ లను మూసివేయడం, ఎన్నికలు జరిగే ప్రాం తాల్లోని విద్యాసంస్థలు, ఆఫీసులకు సెలవులు ప్రకటిం చడం వంటి ముందస్తు చర్యలు చేపట్టామ న్నారు.ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వివరాలను అందజేసి, వారు వాటిని ఐడెంటిఫైడ్ పోలింగ్ కేంద్రాల్లో లేదా మున్సిపల్ ఆఫీసులలో సమర్పించేలా తగిన ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1800 మంది పోలీసులను ఈ 6 లొకేషన్లలో గ్రిడ్ రూపంలో డిప్లాయ్ చేయడం జరిగిందని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేకంగా మైక్రో అబ్జర్వర్స్‌ను నియమించామని, బ్యాంక్ సిబ్బంది, ఎల్ఐసి ఉద్యోగులను ఈ మైక్రో అబ్జర్వర్స్‌గా ఉంచి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా పర్యవేక్షిస్తున్నా మన్నారు. అనంతపురం, తాడిపత్రి, గుత్తి తదితర సున్నితమైన ప్రాంతాల్లో 100 శాతం పోలింగ్ లొకేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానిం చామన్నారు. మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ప్రతిచోటా కనీసం 10 నుండి 15 వరకు డ్రోన్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల రెగ్యులర్ మొబిలైజేషన్‌తో పాటు స్ట్రైకింగ్ ఫోర్సులు, రిజర్వ్ టీమ్‌లను సిద్ధంగా ఉంచామని, ఏదైనా చిన్న ఘటన జరిగినా కేవలం 3 నుండి 5 నిమిషాల వ్యవధిలో ఆ ప్రాంతానికి చేరుకుని అదనపు బలగాలు సహాయపడేలా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు.జిల్లా యంత్రాంగం తరపున సుమారు 1600 మంది సిబ్బందిని క్యూ మెయింటెనెన్స్ మరియు పోలీసులకు సహకరిం చేందుకు కేటాయించడం జరిగిందన్నారు. సాధారణంగా అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల్లో సెంట్రల్ ఫోర్సెస్ వస్తాయి, కానీ ఈసారి అటువంటి కేంద్ర బలగాలు లేనందున, రెవెన్యూ ఇతర ప్రాంతాల్లో శాఖల సిబ్బంది ద్వారానే బేసిక్ క్యూ మెయింటెనెన్స్ నిర్వహించేలా ఏర్పాటు చేశామన్నారు. ఇవి పూర్తిగా అర్బన్ ఎన్నికలు కావడంతో, పోలింగ్ స్టేషన్ అన్నీ అర్బన్ ఏరియాలలోనే అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి దూర ప్రాంత ఇబ్బందులు లేవన్నారు.కొన్ని పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేకంగా రూట్ ఆఫీసర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ, వాహనాలు సమకూర్చామని, చిన్న సందులు, రద్దీ రోడ్లు ఉన్న ప్రాంతాలకు వెళ్లేందుకు వీలుగా మినీ బస్సులను (సుమారు 15-20 మంది కూర్చునేవి) కూడా అందుబాటులో ఉంచామన్నారు.ప్రతి ఒక్కరూ, జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు ముందుకు వచ్చి తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల భద్రతకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతర నిఘా

- స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలే(ఫ్రీ అండ్ ఫెయిర్) జిల్లా పోలీసుల లక్ష్యం
- దాదాపు 2,500 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- లోకల్ పోలీసులతో పాటు ఏ.ఆర్., ఏపీఎస్పీ, ఎస్టీఎఫ్ బలగాల మోహరింపు
- వజ్ర, మైన్ ప్రూఫ్ వాహనాలు, వాటర్ కేనన్లతో ప్రత్యేక భద్రత
- అతి సమస్యాత్మక, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- డ్రోన్లు, సీసీ కెమెరాలు, బాడీ వార్న్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, అక్టోబర్ 31 మనం బ్యూరో : జిల్లాలో ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో (ఫ్రీ అండ్ ఫెయిర్) నిర్వహిం చడమే జిల్లా పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పి. జగదీష్ తెలిపారు. ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 2,500 మంది పోలీసు సిబ్బందిని విధుల్లో నియ మించినట్లు వెల్లడించారు. 2,500 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు:ఎన్నికల బందోబస్తులో భాగంగా లోకల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ , ఏపీఎస్పీ, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) బలగాలను రంగంలోకి దించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించేలా ఏర్పాట్లు చేశారు. వజ్ర వాహనాలు, మైన్ ప్రూఫ్ వాహనాలు, వాటర్ కేనన్లు తదితర ప్రత్యేక పోలీసు వాహనాలను కూడా అందు బాటులో ఉంచారు.సాంకేతిక పరిజ్ఞానంతోనిరంతర నిఘా:పోలింగ్ కేంద్రాలు, సమ స్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్లు, బాడీ వార్న్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ప్రతి కదలికను నిశితంగా పరి శీలించేలా పర్యవేక్షణ వ్యవస్థను సిద్ధం చేశారు. సమ స్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రత: అతి సమస్యాత్మక, సమస్యాత్మకప్రాంతాలపై ప్రత్యేకదృష్టిసారించి సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించారు. రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్‌ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్యూఆర్‌టీ బృందాలు, రిజర్వ్ పార్టీలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను అందు బాటులో ఉంచారు. పరిస్థితులకు అనుగుణంగా తక్షణమే స్పందించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పోలింగ్ రోజు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: పోలీస్‌యాక్ట్ 30,అమలులో ఉన్నసెక్షన్ 144 నిబంధనల ప్రకారం అనవసరంగా ప్రజలు గుంపులుగా గుమిగూడ రాదు.పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో



గుంపులుగా ఉండరాదు.ఎన్నికల విధులకు ఆటంకం కలి గించేచర్యలకు పాల్పడరాదు.పోలీసులసూచనలు, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటి ంచాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయ త్నాలు చేస్తే చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటారు.ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి:ప్రజలుఎలాంటి భయాందోళనలకు గురికా కుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును విని యోగిం చుకోవాలని జిల్లా ఎస్పీవిజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియ మావళిని గౌరవిస్తూశాంతియుతఎన్నికలనిర్వహణకు పోలీసుశాఖకు సహక రించాలనికోరారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలనిసూచించారు.ఎన్నికలప్రశాంతతకు విఘా తం కలిగించేవ్యక్తులు,శక్తులపట్లజిల్లాపోలీసుశాఖఅప్ర మత్తం గా ఉంటుం దని,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వ హణలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- పట్టణ సిఐ దేవానంద్ హెచ్చరిక

రాయదుర్గం అక్టోబరు 31 మనం న్యూస్ : స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆదివారం అనగా 1 నవంబర్ 2026 తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ, డిఏస్పీ ఆదేశాల మేరకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పట్టణ సీఐదేవానంద్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల బందోబస్తు కోసం ఒక డీఎస్పీ, నలుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్ఐలు, సుమారు 200 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు సిఐ దేవానంద్ తెలిపారు.వీరితో పాటు ఒక డీఎస్పీ పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బలగాలు, మూడు ప్రత్యేక పోలీసు బృందాలు, ఆరు శీఘ్ర స్పందన బృందాలు, ఎనిమిది సంచార పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.అలాగే అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి సిబ్బందిని రప్పించి విధులు కేటాయించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ల నిర్వహణ, ఓటర్ల భద్రత కోసం సుమారు 200 మంది మహిళా ప్రత్యేక పోలీసులను కూడా నియమించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘి ంచకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి , మీ యొక్క ఓటు హక్కును ప్రశాంతంగా స్వేచ్ఛగా ఉపయో గించుకోవాలని సీఐ దేవానంద్ కోరారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



చిలమత్తూరు, అక్టోబర్ 31, మనంన్యూస్ : మండల పరిధిలోని మరసలపల్లి పంచాయతీలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. పలువురు నాయ కులు, కార్యకర్తలు శనివారం వైసీపీని వదిలి టీడీపీలో చేరారు. జడ్పీటీసీ అభ్యర్థి రంగారెడ్డి, కన్వీనర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, గౌరీ శంకర్, నందీషప్ప, స్థానిక నాయకుడు బయపరెడ్డి సమక్షంలో వారు టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లెబాటకు ప్రగతి రహదారి.. గోరంట్లకు రూ.5.07 కోట్ల నిధులు

- మూడు ప్రధాన రహదారులకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

- రైతులు, విద్యార్థులు, గ్రామీణ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యాలు

గోరంట్ల, అక్టోబర్ 31, మనం న్యూస్: గోరంట్ల మండల గ్రామీణ రహదారుల అభివృద్ధికి మహర్దశ పట్టనుంది. ఏళ్లుగా రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ఎదురుచూస్తున్న పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం ద్వారా కొత్త మార్గం సుగమం కానుంది. మండలంలోని మూడు ప్రధాన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మొత్తం రూ.5 కోట్ల 7 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టేందుకు మార్గం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. సింగిరెడ్డిపల్లి నుంచి గంగాదేవిపల్లి మీదుగా బూదిలి బ్రిడ్జి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 41 లక్షలు, కొలింపల్లి రోడ్డు నుంచి గుంటిపల్లి వరకు రహదారి నిర్మాణానికి రూ.31 లక్షలు, పుట్టపర్తి ప్రధాన రహదారి నుంచి కొత్తపల్లి, బుచేపల్లి, కొమ్మల తాండ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 35 లక్షలు మంజూరయ్యాయి. ఈ రహదారులు అందుబాటులోకి వస్తే ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రహదారులు కీలకంగా మారనున్నాయి. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితకు గోరంట్ల మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మారుమూల గ్రామాలకు సైతం మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు చీడపీడలు, తెగుళ్ల నివారణపై సూచనలు

కణేకల్, అక్టోబరు 31, మనం న్యూస్: కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం కణేకల్ మండలంలోని కొత్తపల్లి, మాల్యం, సొల్లాపురం గ్రామాల్లో పర్యటించి వివిధ పంటలను పరిశీలించింది. ఈ సందర్భంగా పంటలను ఆశిస్తున్న చీడపీడలు, తెగుళ్లను గుర్తించి వాటి నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. కొత్తపల్లి గ్రామంలో వరి పంటను పరిశీలించగా తెల్ల కంకుల సమస్యను గుర్తించారు. దీని నివారణకు 60 మిల్లీలీటర్ల క్లోరాంత్రనిలిప్రోల్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సొల్లాపురం గ్రామంలో శనగ పంటను పరిశీలించగా మొక్క మొదలు కుళ్లే తెగులు కనిపించింది. దీని నివారణకు 200 గ్రాముల కార్బెండజిమ్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్లు బాగా తడిచేలా పిచికారీ చేయాలని తెలిపారు. భవిష్యత్తులో శనగ విత్తే సమయంలో ప్రతి కిలో విత్తనానికి 1.5 గ్రాముల టెబ్యుకోనజోల్, 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడీ కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు.అనంతరం మాల్యం గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించి సరైన సమయంలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్నను ఆశించే కత్తెర పురుగు నివారణకు 80 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును తగిన మోతాదులో నీటిలో కలిపి మొక్క సుడిలో వేయాలని సూచించారు. మిరప పంటలో నల్ల తామర పురుగును గుర్తించి, దీని నివారణకు 160 మిల్లీలీటర్ల స్పైరోటెట్రామెట్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు వివరించారు. ఈ క్షేత్ర





పర్యటనలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ శిరీష, కణేకల్ వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతులు పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ శాస్త్రవేత్తల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. గమనిక: పిచికారీ మోతాదులు, మందుల వినియోగ విధానాన్ని సంబంధిత శాస్త్రవేత్తలు లేదా వ్యవసాయ అధికారుల వద్ద మరోసారి నిర్ధారించుకుని అమలు చేయాలి.

సింగనమల క్రాస్ లో అన్నదాన కార్యక్రమం... జె రాంచరణ్ యాదవ్

శింగనమల అక్టోబర్ 31 మనం న్యూస్: శింగనమల క్రాస్ లో శ్రీ ఋష్య శృంగమహాముని మరియు శ్రీ రంగరాయలు వారి ఇరువురి జ్ఞాపకార్థంగా 70వ శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో జె. రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ 70 వారాలు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ఆ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజు అన్నదానానికి నిత్యవసర వస్తువులు అందించిన స్వామివారి భక్తుడు చిన్న జలాలపురం గ్రామానికి చెందిన బోయ నారాయణ శ్రీ ఋష్య శృంగ మహాముని స్వామి పేరుమీద పూజాకార్యక్రమాలు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు వారికి స్వామివారి చిత్రపటం నుంచి సన్మానించడం జరిగింది రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ కుటుంబమునకు ఆదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. ఈ 70 వారాలు అన్నదాన కార్యక్రమానికి స్వామివారి భక్తుడు గోవిందరాయుని పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది నరసింహులు టమోటాబాక్స్ కూరగాయలు అందిస్తున్నారు. అలాగే అనంతపురం అనంతపురం కాయగూరల బాబయ్య పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు. అలాగే 70వారాల అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దమట్లగొంది సురేంద్ర యాదవ్ సూర్య రెడ్డి మునీంద్ర తదితరులు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా లోని ప్రజలు, శింగనమల మండలం మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వారికి ఆ ఋషి శృంగ మహాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము.





వీధిలైట్లు లేక అంధకారంలో ఉన్న చైతన్య కాలనీ

నార్పల అక్టోబర్ 31మనం న్యూస్ : గ్రామంలోని చైతన్య కాలనీలో పంచాయితి బోరు వద్ద వీధి లైట్లు వెలగడం లేదు, రాత్రి సమయాల్లో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రులు ఏ దొంగలు వస్తారు తెలియదు ఏం జరుగుతుందో తెలియదు అలా తయారయింది చైతన్య కాలనీ వీధిలైట్లు లేక కావున దయచేసి మా కాలనీలో వీధి లైట్ల సమస్యను పరిష్కరించి, ప్రభు అని కాలనీవాసులు వాపోతున్నారు.లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోగలరు.

తలారి రంగయ్య పై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

- టీడీపీ కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్నా లక్ష్మి తిమ్మరాజు

- ఓటర్లను మభ్య పెట్టేందుకు వైసీపీ అసత్య ఆరోపణలు





కళ్యాణదుర్గం అక్టోబర్ 31 మనంన్యూస్ : మునిసిపల్ ఎన్నికల వేళ కూటమి మున్సిపల్ ఛైర్మెన్ అభ్యర్థిగా బుట్నా లక్ష్మీ తిమ్మరాజు పై తలారి రంగయ్య తప్పుడు ఆరోపణలు చేశారంటూ ఆమె పోలీస్ స్టేషన్ లో వైసీపీ నేతపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.తాను శ్రీలంక వాసినంటూ తన పౌరసత్వంపై లేనిపోని ఆరోపణలతో ఎన్నికల అధికారులకు 28 న ఫిర్యాదు చేశారని బుట్నా లక్ష్మీతిమ్మరాజు ఆరోపిస్తున్నారు.ఒక్క ఆధారం కూడా లేకుండా ఫేస్‌బుక్, వాట్సప్, ఇంస్టాల్లో తన పరువు తీసేలా ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1978లోనే కళ్యాణదుర్గం కోడలిగా వచ్చాను, ముగ్గురు బిడ్డల తల్లిని, నా పౌరసత్వాన్ని ప్రభుత్వమే గుర్తించి అన్ని కార్డులు ఇచ్చిందన్నారు.ఎన్నికల అధికారులు నా నామినేషన్ కూడా ఆమోదించి సైకిల్ గుర్తు కేటాయించారని తెలిపారు. అయినా కావాలనే నాపై బురద చల్లుతున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రాప్తాడులో విద్యార్థినిపై రంపంతో దాడి ఘటన తీవ్రంగా కలచివేసింది

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి అర్బన్ అక్టోబర్ 31 మనం న్యూస్: రాప్తాడులో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదువుతున్న గోపిక లక్ష్మి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. అభం శుభం తెలియని విద్యార్థినిపై ఇలాంటి దాడి జరగడం హృదయవిదారకమని, బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అధికారులను ఆయన కోరారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గుమ్మేపల్లిలో జోరందుకున్న సైకిల్ ప్రచారం

- అభ్యర్థులకు ప్రజల మద్దతు కోరిన నాయకులు... దేగల కృష్ణమూర్తి



శింగనమల అక్టోబర్ 31 మనం న్యూస్: శింగనమల మండలం కల్లుమడి ఎంపీటీసీ పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. కల్లుమడి ఎంపీటీసీ అభ్యర్థి ఎం. కృష్ణకు, జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పెద్దిరాజుకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఎన్నికల సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, గ్రామ అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థి ఎం. కృష్ణను, జనసేన జడ్పీటీసీ అభ్యర్థి పెద్దిరాజుకు తమ అమూల్యమైన ఓటుతో మద్దతు అందించాలని కోరారు. గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడంతో ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. గుమ్మేపల్లిలో సైకిల్ ప్రచారం జోరందుకోవడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

విద్యార్థినిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బి రాంప్రసాద్ నాయక్



కదిరి అక్టోబర్ 31 మనం న్యూస్: రాప్తాడులో విద్యార్థిని పై రంపంతో దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర ఆయన మాట్లాడుతూ రాప్తాడులో విద్యార్థి పై జరిగిన అమానుష దాడి తీవ్ర ఆవేదనకు గురిచేసిందనీ అభశీ శుభం తెలియని విద్యార్థినిపై ఇలాంటి దాడి జరగ కుండా చూడాలని బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని పేద విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని నిందితు డిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మాటలు కాదు.. చేసిన పనులే గీటురాయి..!

-అభివృద్ధి కొనసాగాలంటే కూటమికే పట్టం కట్టాలి..
-గాజు గ్లాసు, సైకిల్ గుర్తులకు ఓటేయండి.. భారీ మెజార్టీతో గెలిపించండి
-కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గోరంట్ల రూపురేఖలు మారుస్తాం
-జగన్ పాలనలో విధ్వంసం, రాజకీయ కక్షసాధింపులే అధికం.. వైసీపీపై మంత్రి సవిత విమర్శనాస్త్రాలు
-గోరంట్ల మండలంలో గ్రామగ్రామాన విస్తృత ఎన్నికల ప్రచారం





గోరంట్ల, అక్టోబర్ 31, మనం న్యూస్: ఎన్నికల్లో అభ్యర్థుల మాటలు, హామీల కంటే వారు చేసిన అభివృద్ధిని బేరీజు వేసుకుని ఓటు వేయాలని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గోరంట్ల మండల పరిధిలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మంత్రి సవిత గ్రామగ్రామాన ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్ల మద్దతు కోరారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహిళలు, రైతులు, యువత, పేద కుటుంబాలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, అభివృద్ధి కంటే విధ్వంసానికి, ప్రజా సంక్షేమం కంటే రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇచ్చారంటూ విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పకుండా ఇప్పుడు మళ్లీ ప్రజల ముందుకు వచ్చి మాటల గారడీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత పాలనలో జరిగిన పరిణామాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని, ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలతో పోల్చి చూసి ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ప్రజాక్షేత్రంలో తగిన సమాధానం తప్పదని, రాజకీయంగా మడతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని వైసీపీ నాయకులపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పెనుకొండ నియోజకవర్గానికి వలస పక్షుల్లా వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే వారి మాటలను నమ్మవద్దని సూచించారు.



గోరంట్ల మండలంలోని మారుమూల గ్రామాలకు సైతం రహదారి సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పెనుకొండ నియోజకవర్గం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, వాటి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ నుంచి సుమారు 50 మందికి కియాలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. గోరంట్ల ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ ఎన్నికల్లో గోరంట్ల జడ్పీటీసీ జనసేన అభ్యర్థి సునేత్ర యాదవ్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, ఎంపీటీసీ అభ్యర్థులైన మందలపల్లి సావిత్రమ్మ కన్నారెడ్డి, పుట్టగుండ్లపల్లి శారదాబాయి, నార్శింపల్లి నాగభూషణ, బూదిలి శ్రావణి, రెడ్డిచెరువుపల్లి నిడిమామిడప్పలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి సవిత ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన జడ్పీటీసీ అభ్యర్థి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి!

నార్పల అక్టోబర్ 31మనం న్యూస్: మండల కేంద్రంలోని ఎంపీటీసీ 4, కోటవీధి, దుగుమర్రి రోడ్డు, మెయిన్ రోడ్ ప్రాంతాల్లో అభర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,
ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నార్పల--4 ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న రాయదుర్గం తేజ లక్ష్మికి రెండో బ్యాలెట్‌లో గాజుగ్లాసు గుర్తు కి ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరపున బ్యాలెట్‌లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, అలాగే జడ్పీటీసీ కూటమి అభ్యర్థి ఆకుల అరుణకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, మండల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు గంజికుంట రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాద్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజకీయ బరిలో మొండెం రవికుమార్ రెడ్డి..

- సర్పంచ్‌గా మొదలైన ప్రస్థానం.. జడ్పీటీసీ పీఠమే లక్ష్యంగా అడుగులు..!
- పరిటాల శ్రీరామ్ వంటి రాజకీయ ప్రాధాన్యం ఉన్న ప్రత్యర్థిని ఎదుర్కొంటూ.. తన రాజకీయ బలాన్ని నిరూపించుకునే ప్రయత్నం..!
- ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయ బరిలో..!

నల్లచెరువు అక్టోబర్ 31 మనం న్యూస్: స్థానిక రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మొండెం రవికుమార్ రెడ్డి ఇప్పుడు మరో కీలక రాజకీయ పరీక్షకు సిద్ధమయ్యారు. గతంలో గ్రామ సర్పంచ్‌గా పనిచేసి పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన ఆయన.. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. తాజాగా జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలో నిలవడంతో నల్లచెరువు మండల రాజకీయాల్లో ఆయన పోటీ చర్చనీయాంశంగా మారింది.

సర్పంచ్‌గా అనుభవం.. ఇప్పుడు మండల స్థాయి రాజకీయాలపై గురి..

గ్రామస్థాయి రాజకీయాల నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రవికుమార్ రెడ్డి గతంలో సర్పంచ్‌గా పనిచేశారు. ఆ సమయంలో గ్రామంలో కొన్ని పంచాయతీ అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా స్థానికంగా గుర్తింపు పొందారు. సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం, గ్రామస్థాయి ప్రజా సంబంధాలు ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల్లో తనకు ఎంతవరకు కలిసి వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు పార్టీ శ్రేణులతో ఉన్న సంబంధాలు, స్థానిక నాయకత్వంతో సమన్వయం, ప్రజల్లో తనకున్న పరిచయాలు ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. గ్రామస్థాయి నాయకుడిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానాన్ని మండల స్థాయిలో మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

ప్రత్యర్థిగా పరిటాల శ్రీరామ్.. రాజకీయంగా కీలకమైన పోటీ..!

ఈ ఎన్నికల్లో రవికుమార్ రెడ్డి ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ రూపంలో ఉంది. పరిటాల కుటుంబానికి ఉన్న రాజకీయ నేపథ్యం, శ్రీరామ్‌కు పార్టీలో ఉన్న ప్రాధాన్యం ఈ పోటీకి ప్రత్యేక రాజకీయ ప్రాముఖ్యతను తీసుకొచ్చాయి.ఇలాంటి రాజకీయ ప్రాధాన్యం ఉన్న ప్రత్యర్థి బరిలో ఉన్నప్పటికీ రవికుమార్ రెడ్డి పోటీ నుంచి వెనక్కి తగ్గకుండా తన అభ్యర్థిత్వాన్ని నిలబెట్టుకోవడం గమనార్హం. అయితే రాజకీయ నేపథ్యం ఒక్కటే ఎన్నికల ఫలితాలను నిర్ణయించదు.అభ్యర్థికి ఉన్న స్థానిక సంబంధాలు, గతంలో చేసిన పనులు, పార్టీ శ్రేణుల సమష్టి కృషి, ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా విజయావకాశాలను ప్రభావితం చేస్తాయి.ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్‌కు ఉన్న రాజకీయ బలాన్ని రవికుమార్ రెడ్డి ఏ స్థాయిలో ఎదుర్కొంటారు? గతంలో సర్పంచ్‌గా సంపాదించుకున్న గుర్తింపును జడ్పీటీసీ ఎన్నికల్లో ఓట్లుగా మలచుకోగలుగుతారా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

వ్యక్తిగత గుర్తింపు వర్సెస్ పార్టీ రాజకీయ బలం..!

జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ గుర్తింపు, నాయకుల ప్రభావంతో పాటు అభ్యర్థి వ్యక్తిగత రాజకీయ బలం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కోణంలో చూస్తే రవికుమార్ రెడ్డికి గత సర్పంచ్ పదవి ద్వారా లభించిన అనుభవం ఒక అంశం కాగా, మండల కన్వీనర్‌గా పార్టీ కార్యకలాపాల్లో ఆయన నిర్వహిస్తున్న పాత్ర మరో అంశం.అయితే గ్రామస్థాయి పరిచయాలను మండలవ్యాప్తంగా ఓటర్ల మద్దతుగా మార్చుకోవడం అంత సులభం కాదు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం, ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించడం, స్థానిక సమస్యలపై స్పష్టమైన వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలు ఆయన రాజకీయ వ్యూహానికి పరీక్షగా నిలవనున్నాయి.మరోవైపు పరిటాల శ్రీరామ్‌కు ఉన్న రాజకీయ ప్రాధాన్యం ఈ పోటీని సాధారణ ఎన్నికల పోరుగా కాకుండా, స్థానిక నాయకత్వం తమ బలాన్ని నిరూపించుకునే వేదికగా మార్చే అవకాశముంది.



రాజకీయ భవిష్యత్తుకు కీలకమైన ఎన్నిక.!

మొండెం రవికుమార్ రెడ్డికి ఈ జడ్పీటీసీ ఎన్నిక కేవలం ఒక పదవి కోసం జరిగే పోటీ మాత్రమే కాదు.గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం నుంచి మండల స్థాయి రాజకీయ నాయకుడిగా ఎదిగిన తన ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఇది ఒక ముఖ్యమైన అవకాశం.పరిటాల శ్రీరామ్ వంటి రాజకీయ ప్రాధాన్యం ఉన్న ప్రత్యర్థిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో రవికుమార్ రెడ్డి తనకున్న స్థానిక బలాన్ని ఎంత సమర్థంగా వినియోగించుకుంటారు? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎంతవరకు సమన్వయం చేయగలుగుతారు? గతంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి మద్దతు కూడగట్టగలుగుతారా? అన్న అంశాలపై ఎన్నికల ఫలితం ఆధారపడి ఉంటుంది.ఒకవైపు రాజకీయ నేపథ్యం, పార్టీ బలంతో ముందుకొస్తున్న పరిటాల శ్రీరామ్.. మరోవైపు గత సర్పంచ్ అనుభవం, మండల స్థాయి పార్టీ బాధ్యతలతో బరిలో నిలిచిన మొండెం రవికుమార్ రెడ్డి.. ఈ ఇద్దరి మధ్య పోటీ నల్లచెరువు మండల రాజకీయాల్లో ఎలాంటి ఫలితాన్ని తీసుకొస్తుందన్నది వేచి చూడాలి.

మండల కేంద్రంలో బీజేపీ ప్రచారం.. ఓటర్లను కలిసిన జడ్పీటీసీ అభ్యర్థి కామిశెట్టి శివమ్మ



నంబుల పూలకుంట అక్టోబర్ 31 మనం న్యూస్: నంబులపూలకుంట మండల కేంద్రంలో బీజేపీ, ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి కామిశెట్టి శివమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు.కూటమి ప్రభుత్వ పాలన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్మోహన్, షేక్ షమీముల్లా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు విస్తృతంగా ప్రజలను కలుస్తున్నారు.

టిడిపి మాజీ సర్పంచ్ గజ్జిల లక్ష్మయ్య కన్నుమూత

- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన మాజీ సర్పంచ్
- 1989 నుంచి 1994 వరకు కట్టారుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సేవలు



గాండ్లపెంట, అక్టోబర్ 31 (మనం న్యూస్): గాండ్లపెంట మండలం కట్టారుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గజ్జిల లక్ష్మయ్య శనివారం సాయంత్రం 3:30 గంటలకు కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
గజ్జిల లక్ష్మయ్య 1989 నుంచి 1994 వరకు తెలుగుదేశం పార్టీ తరఫున కట్టారుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. తన పదవీకాలంలో గ్రామ పంచాయతీ ప్రజలకు సేవలందించారు. గ్రామ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన మృతి స్థానికంగా విషాదాన్ని నింపింది.
సుదీర్ఘకాలం ప్రజాజీవితంతో అనుబంధం కలిగిన మాజీ సర్పంచ్ లక్ష్మయ్య మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

మండల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం



- ఎంపీటీసీ అభ్యర్థి షేక్ సైదాబాను జడ్పిటిసి అభ్యర్థి కామిశెట్టి శివమ్మ మద్దతుగా ఇంటింటి ప్రచారం

నంబుల పూలకుంట అక్టోబర్ 31 మనం న్యూస్ : మండల కేంద్రం ఎంపీటీసీ అభ్యర్థి షేక్ సైదాబాద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండే రవి, భాష తదితరులు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా దండే రవి, భాష, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. తమ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపిస్తే, మండల అభివృద్ధికి కృషి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మండలంలోని సమస్యలు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తామని ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

దర్గా హెున్నూరులో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ప్రత్యేక ప్రార్థనలు

బొమ్మనహాల్ అక్టోబర్ 30 మనం న్యూస్: మండలం లోని దర్గా హెున్నూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజరత్ సర్మస్త్ వలి దర్గా వద్ద నిర్వహిస్తున్న స్వామివారి సవారి వేడుకల్లో భాగంగా శు క్రవారం రాత్రి రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనేలా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం లో సయ్యద్ రహ్మతుల్లా, హుస్సేన్ చిస్తి, ముత్తావలి 8 వ పీఠాదిపతి,సయ్యద్ ఖాజా పీరా, హుస్సేన్ చిస్తి, సయ్యద్ ఇనాయత్ బాబా చిస్తి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై. కేశప్ప, రెండో ఎంపీటీసీ అభ్యర్థి హెచ్. ఆనంద్, మొదటి ఎంపీటీసీ అభ్యర్థి వి.ఎల్. దినేష్‌బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వి.ఎల్. రామాంజనేయులు, వాల్మీకి నాగరాజు, మహమ్మద్ రఫీ, రామస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం.. పోలీసులకు డీఎస్పీ దిశానిర్దేశం

- పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి.. ఓటర్ల స్వేచ్ఛకు భద్రత కల్పించాలి
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచన



పుట్టపర్తి, అక్టోబర్ 31 మనం న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీలో ఆదివారం జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎన్నికల విధులకు నియమితులైన పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వహించాలని పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యరావు సూచించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికల బందోబస్తు విధులకు హాజరుకానున్న పోలీసు అధికారులు, సిబ్బందికి డీఎస్పీ ప్రత్యేకంగా విధులపై దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధుల్లో నిర్దిష్ట సమయానికి హాజరుకావాలని, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించాలన్నారు.
పోలింగ్ కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపట్ల చట్టప్రకారం వ్యవహరించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.
ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని డీఎస్పీ మాణిక్యరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐలు యువరాజు, సురేష్, శ్రీనివాసులు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై క్రూరదాడి అమానుషం

-- ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ,
-రాష్ట్ర అధ్యక్షులు, నల్లపల్లి, విజయభాస్కర్ తీవ్ర ఖండన



కుందుర్పి అక్టోబర్ 31 మనం న్యూస్: రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఒక విద్యార్థినిపై క్రూరంగా దాడి చేసి,రక్త గాయపరచిన ఘటనను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు ,నల్లపల్లి, విజయభాస్కర్ తీవ్రంగా ఖండించారు.శనివారం ఆయన ఈ ఘటనపై పత్రిక ప్రకటనను ఈ మేరకు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సిన పాఠశాలల్లో ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న బాలికలకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. పాఠశాలలు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే దేవాలయాలుగా ఉండాలి తప్ప భయాందోళనలకు నిలయాలుగా మారకూడదని పేర్కొన్నారు. బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించ కూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల రక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తద్వారా ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి, సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. గాయ పడిన విద్యార్థినికి మెరుగైన వైద్య చికిత్స అందించడంతో పాటు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాలికల భద్రతే సమాజ భద్రత. పాఠశాలల్లో విద్యార్థినులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని నల్లపల్లి, విజయభాస్కర్ డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు

-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- పట్టణ సిఐ దేవానంద్ హెచ్చరిక

రాయదుర్గం అక్టోబరు 31 మనం న్యూస్: స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆదివారం అనగా 1 నవంబర్ 2026 తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ, డివిస్పీ ఆదేశాల మేరకు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పట్టణ సీఐ దేవానంద్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్నికల బందోబస్తు కోసం ఒక డీఎస్పీ, నలుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్ఐలు, సుమారు 200 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు సిఐ దేవానంద్ తెలిపారు.వీరితో పాటు ఒక డీఎస్పీ పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బలగాలు, మూడు ప్రత్యేక పోలీసు బృందాలు, ఆరు శీఘ్ర స్పందన బృందాలు, ఎనిమిది సంచార పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే అన్ని పోలీస్‌స్టేషన్ల నుంచి సిబ్బందిని రప్పించి విధులు కేటాయించామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ల నిర్వహణ, ఓటర్ల భద్రత కోసం సుమారు 200 మంది మహిళా ప్రత్యేక పోలీసులను కూడా నియమించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి , మీ యొక్క ఓటు హక్కును ప్రశాంతంగా స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని సీఐ దేవానంద్ కోరారు.

కులమతాలకు అతీతంగా ఘనంగా దర్గా షర్మస్త్ వలి ఉరుసు



బొమ్మనహాల్ అక్టోబరు 31 మనం న్యూస్: మండలం దర్గా హోన్నూరు గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజరత్ షర్మస్త్ వలి దర్గా ఉరుసు ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున గుర్రం సవారీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హోన్నళ్లి గ్రామం నుంచి సంప్రదాయబద్ధంగా ప్రారంభమైన గుర్రం సవారీ దర్గా హోన్నూరు గ్రామానికి చేరుకుంది. అనంతరం దర్గా వద్ద పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ ఉరుసు వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి దర్గాను దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దర్గా పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. కులమతాలకు అతీతంగా భక్తులు ఐక్యత, సోదరభావంతో ఉత్సవాల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. సీఐ నాయకత్వంలో మండల ఎస్సై నభీరసూల్ తన సిబ్బందితో కలిసి దర్గా పరిసర ప్రాంతాల్లో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. పోలీసుల పర్యవేక్షణలో ఉరుసు వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

టిడిపి తోనే అభివృద్ధి అంటున్న తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి

- గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృషి



ఓడిచెరువు: అక్టోబర్ 31మనం న్యూస్: ఓబుల దేవర చెరువు మండలం తిప్పేపల్లి పంచాయతీ తెలుగుదేశం ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీటిని అందించి, రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడంతో పాటు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు అధిక నిధులు మంజూరు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఓడిచెరువు మండలంలోని తిప్పేపల్లి పంచాయతీలోని ఎస్సీ కాలనీ ,తిప్పేపల్లి, తిప్పేపల్లితండా, ఉంట్లవారి పల్లి, జేరికుంటపల్లి గ్రామాల్లో టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి సిరియాల ప్రసాద్, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మండల టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పేపల్లి పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ టీడీపీ అభ్యర్థులకు మద్దతు కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తిప్పేపల్లి పంచాయతీ అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తోందని పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ఎన్నికైన సర్పంచ్ లకు కనీసం చిల్లిగవ్వ కూడా అభివృద్ధికి ఇవ్వలేదని గుర్తు చేశారు.వీధిలైట్లు , త్రాగునీరు కలించలేని దుస్థితిలో వైసీపీ పాలన సాగిందని ,వీటిని ప్రజలు ఎన్నటికి మర్చిపోలేరని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, త్రాగునీరు ,వీధిలైట్లు ,మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. ఈనెల 5 న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడి చెరువు మండల టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిరియాల ప్రసాద్, ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రజలు తమ మద్దతు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు , స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థినిపై దాడి చేసిన నిందితుడిని తక్షణమే శిక్షించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర డిమాండ్



కదిరి అర్బన్ అక్టోబర్ 31 మనం న్యూస్: రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గోపిక లక్ష్మిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీ సత్య సాయి జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శేషం మహేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అభ్యసిస్తూ ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కంటున్న విద్యార్థినిపై ఇలాంటి దాడి జరగడం అత్యంత బాధాకరం, ఆందోళనకరమని విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన పాఠశాల ప్రాంగణంలోనే ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో విద్యార్థుల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు. విద్యార్థినిపై చెట్లు కోసే రంపంతో దాడి చేసి గొంతు కోసిన సంఘటన సమాజాన్ని కలచి వేస్తుందని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు . ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, ఆమె ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యశాఖ తక్షణ చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేసారు . బాధిత విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భద్రతపై బాధ్యత వహించాలనీ రాష్ట్రంలో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడటం ఆందోళనకరమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, బాలికల భద్రత, విద్యాసంస్థల్లో రక్షణ చర్యలు ప్రభుత్వానికి ప్రాధాన్యతా అంశాలుగా ఉండాలనీ కేవలం విద్యా సంస్కరణలు, అభివృద్ధి ప్రకటనలు చేయడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదనీ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశం పట్ల ప్రజలపట్ల నిబద్ధత బాధ్యత ఐక్యతను అందించిన గొప్ప స్ఫూర్తి

- దేశానికి తొలి ఉప ప్రధాని,తొలి హోంమంత్రి
-దేశ భద్రతను పటిష్టం చేసిన పటేల్
-స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన
-అసలు సిసలైన ప్రజానాయకుడు



కుందుర్పి, అక్టోబర్ 31 (మనం న్యూస్): దేశంపట్ల ప్రజల పట్ల బాధ్యత ఐక్యత పట్ల అంకితభావంను మనకు ఆందించిన పటేల్ గొప్ప స్ఫూర్తి అని కుందుర్పి బుషిడిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ టి, అరుణ విద్యార్థులకు ప్రజలుకు సూచించారు.శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కుందుర్పిలో బుషి డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అరుణ అధ్యాపకులు, జాతీయ సేవా పథకం ఎన్,ఎస్,ఎస్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.వీరు తొలుత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి పూజించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అరుణ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం, సేవలను ఈసందర్భంగా కొనియాడారు. 560కి పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమగ్రతకు పునాది వేసిన మహోన్నత నేత సర్దార్ పటేల్ అన్నారు. బ్రిటిష్ పాలనలో స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఘనత ఆయనదే అన్నారు, బార్డోలి సత్యాగ్రహం ద్వారా 'సర్దార్' అనే బిరుదును పొందారు అని గుర్తు చేశారు. అంతేకాక దేశానికి తొలి ఉప ప్రధానమంత్రి మరియు తొలి హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశ భద్రతా వ్యవస్థను పటిష్టం చేశారుని వివరించారు. రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన నిజమైన ప్రజా నాయకుడు, స్వాతంత్ర్యానంతరం అధికార వికేంద్రీకరణకు కృషి చేశారు. ఆయన స్ఫూర్తితోనే నేడు జాతీయ ఐక్యతా దినోత్సవంను మనం జరుపుకుంటున్నాం, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

పవన్ కల్యాణ్ ఆశయాలే ఆకర్షణ.. జనసేనలోకి కొత్త చేరికలు!

- గోరంట్ల చౌడేశ్వరి కాలనీలో మాజీ వార్డు సభ్యుడు అంబే సత్యనారాయణ, ఈశ్వరయ్య పార్టీలో చేరిక



గోరంట్ల అక్టోబర్ 31 మనం న్యూస్ : జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు, ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో గోరంట్ల మండలంలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు అంబే సత్యనారాయణ, ఈశ్వరయ్య జనసేన పార్టీలో చేరారు. వారికి జనసేన మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ తదితరులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడులో ద్యార్థినిపై దాడి దురదృష్టకరం

- దుర్మార్గుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి- ఈదాడిని తీవ్రంగా ఖండించిన ఎపిటిఎఫ్ కుందుర్పి. అక్టోబర్ 31మనం న్యూస్ : రాప్తాడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినిపై శనివారం ఉన్మాది దాడి చేయడం దురదృష్టకరం , చాలా బాధాకర విషయమని,ఈ దాడి చేసిన ఉన్మాది వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎపిటిఎఫ్ 1938 కుందుర్పి మండల శాఖ డిమాండ్ చేసింది. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో ఉన్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి పై దాడిచేసిన ఘటన తమను కలచివేసిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈఘటన చోటుచేసుకొవడం పట్ల మండిపడుతూ ఆ సంఘం నాయకులును తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దాడిన ఖండించిన ఘటనలో ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు ,బి.సి. తిమ్మప్ప, బొమ్మయ్య, మండల శాఖ అధ్యక్షులు, శిరీష, ప్రధాన కార్యదర్శి, మంజునాథ్, ఉపాధ్యాయులు, రవికుమార్, సునీత, ప్రియాంక, ఉపేంద్ర, నాగరాజు, శ్రీనివాసులు, రాజా, రవి, శీనా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఉరుసు వేడుకల్లో ఘనంగా ఎద్దుల పోటీలు

- మొదటి బహుమతి రూ.10 వేలు.. రెండో బహుమతి రూ.5 వేలు



బొమ్మనహాల్, అక్టోబరు 31, మనం న్యూస్:, బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూరు గ్రామంలో జరుగుతున్న హజరత్ షర్మస్ వలి ఉరుసు వేడుకల్లో భాగంగా శనివారం ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన వారు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నారాయణ మొదటి బహుమతి సాధించి రూ.10 వేల నగదు బహుమతి అందుకున్నారు. అరేకూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు రెండో బహుమతి సాధించి రూ.5 వేలు, కమ్మూరు గ్రామానికి చెందిన ఎరిస్వామి మూడో బహుమతి సాధించి రూ.3 వేల నగదు బహుమతి అందుకున్నారు.
విజేతలకు బహుమతులు అందించేందుకు బళ్లారికి చెందిన భూమి ఆగ్రో వ్యవస్థాపకుడు బ్రహ్మయ్య, ఎరువుల దుకాణం యజమాని భరత్ దాతలుగా ముందుకొచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆర్. రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఆర్.కె. రామకృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు బడిగె వన్నూరుస్వామి, దర్గా హోన్నూరు ఎంపీటీసీ అభ్యర్థి కల్పకుర్తి రామాంజనేయులు, మొండి వన్నూరుస్వామి, ఆర్. నాగేంద్ర, కాపు సిద్దేశ్, ప్రసాద్, ఆర్.కె. వన్నూరుస్వామి, బండూరు వణేష్, బంగి వన్నూరుస్వామి, ఎల్లప్ప, వంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలికపై దాడి ఘటనపై మంత్రి సవిత ఆగ్రహం.. అధికారులకు తక్షణ ఆదేశాలు

- ఎన్నికల ప్రచారంలో ఉన్నా ఆగని స్పందన.. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి న్యాయానికి చర్యలు చేపట్టాలని సూచన!



గోరంట్ల, అక్టోబర్ 31 మనం న్యూస్: ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గోపికలక్ష్మిపై జరిగిన దాడి ఘటన మంత్రి సవిత దృష్టికి రావడంతో ఆమె వెంటనే స్పందించారు. బాలికపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న మంత్రి తీవ్రంగా స్పందిస్తూ, ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత విద్యార్థినికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గోరంట్ల మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సమయంలోనూ ఘటనపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడిన మంత్రి సవిత, బాధిత విద్యార్థినికి న్యాయం జరగాలన్న అంశంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

పోలీస్ అధికారులకు చిందనూరు శుభాకాంక్షలు



రాయదుర్గం అక్టోబర్ 31 మనం న్యూస్: పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన ముగ్గురు పోలీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వ అవార్డులు లభించాయి. సీఐ వెంకటరమణ, సీఐ జయానాయక్, ఎస్ఐ నాగమధు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ చిందనూరు నాగరాజు ఈ సందర్భంగా ఈ ముగ్గురు పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావం, ప్రజలకు అందించిన సేవలతోనే ఈ ముగ్గురు అధికారులకు యావత్ భారతదేశం వ్యాప్తంగా గుర్తింపు లభించిందని చిందనూరు నాగరాజు పేర్కొన్నారు. ముగ్గురు అధికారులకు కేంద్ర స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల చిందనూరు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ ముగ్గురు అధికారుల సేవలను అభినందించారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 31న కేంద్ర హోంశాఖ ప్రకటించిన 2026 కేంద్ర హోంమంత్రి దక్షతా పతకాలకు దేశవ్యాప్తంగా 490 మంది పోలీసు సిబ్బంది ఎంపికయ్యారు. పోలీసు ఆపరేషన్లు, దర్యాప్తు, నిఘా తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఈ పురస్కారాలు అందజేస్తారు.

కుందుర్పిలో కోట అంజన్నకు విశేష పూజలు..

కుందుర్పి అక్టోబర్ 31 (మనం న్యూస్) : కుందుర్పిలో స్థానిక కోటలో వెలిసిన అంజన్న ఆలయంలో శనివారం అర్చకుడు లక్ష్మి కాంత్ ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు.తొలత పవనీపుత్రుడుకు ముఖతొడుగు, చేతుల,కాళ్ళు ,గదాలును అలంకరణ, వివిధ రకాల పూలమాలలతో పీతాంబ్రాలుతో అత్యంత సుందరంగా అలంకరించారు.భక్తులు స్వామి వారిని భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో పూజలు చేసి భక్తిభావం, ఆధ్యాత్మికను పెంపొందించేలా చాటుకున్నారు. స్వామి వారిని మహిళలు భక్తాదులు తమను చల్లగా దీవించాలని ఆశీస్సులుతో అనుగ్రహం పొందారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గూగూడు లో ఫ్యాన్ సందడి

నార్పల అక్టోబర్ 31మనం న్యూస్ :మండల జడ్పీటీసీ అభ్యర్థి,,బి. శివనందరెడ్డి, గూగూడు వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి సుజాత స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజున గూగూడు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలిసి, జగనన్న హయాంలో జరిగిన సంక్షేమాన్ని గుర్తుచేస్తూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన అభ్యర్థులని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే గ్రామ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



విద్యార్థినిపై దాడి అమానుషం.. బాధ్యులపై కఠిన చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది..

- ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం అక్టోబర్ 31 మనం న్యూస్ :

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని గోపికలక్ష్మి పై జరిగిన అమానుష దాడి తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదిలో ఇలాంటి ఘటన అత్యంత ఆందోళనకరమని, బాధకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధిత కుటుంబం అధైర్యపడవద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అలాగే కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దోషులకు తగిన శిక్ష విధిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.

మతసామరస్యానికి ప్రతీకగా హోసన్నూరు స్వామి సహారి

- హిందూ, ముస్లింల ఐక్యతతో వైభవంగా ఉత్సవం
- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు



బొమ్మనహాల్, అక్టోబరు 31, మనం న్యూస్,

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూరు గ్రామంలో వెలసిన హోన్నూరు స్వామి దేవుడి సహారి ఉత్సవం శనివారం తెల్లవారుజామున అత్యంత వైభవంగా నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు ఐక్యంగా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం విశేషం. వన్నెళ్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేపీ వన్నూరుస్వామి ఇంటి నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి, దర్గా చెరువు వద్ద నుంచి సంప్రదాయబద్ధంగా సహారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యుడు కాలవ శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రాయదుర్గం గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. డి. హీరేహాల్ ఎస్సైలు సబీరసల్, నాగమధు, గురుప్రసాద్‌రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది భద్రతా విధుల్లో పాల్గొన్నారు. మతాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కటై నిర్వహించిన ఈ ఉత్సవం గ్రామంలో సోదరభావానికి, ఐకమత్యానికి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమం లో సయ్యద్ రహ్మతుల్లా, హుస్సేన్ చిస్టి, ముత్తావలి 8 వ పీఠాదిపతి,సయ్యద్ ఖాజా పీరా, హుస్సేన్ చిస్తి, సయ్యద్ ఇనాయత్ బాబా చిస్తి, తదితరులు పాల్గొన్నారు.



స్వతంత్ర అభ్యర్థి మహేందర్ విస్తృత ప్రచారం

బొమ్మనహాల్, అక్టోబరు 31, మనం న్యూస్,

బొమ్మనహాల్ మండల పరిధిలోని బండూరు, ఉద్దేహాళ్ గ్రామాల్లో మండల స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి మహేందర్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, తనకు మద్దతు తెలిపి బీరువా గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానన్నారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవాభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

ఒక మండలం.. ఒక అవకాశం.. జిల్లా స్థాయి నాయకత్వంపై ఆశలు..

- నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికపై ఆసక్తి....
- పరిటాల శ్రీరామ్ అభ్యర్థిత్వంతో రాజకీయ ప్రాధాన్యం..!

నల్లచెరువు అక్టోబర్ 31 మనం న్యూస్: ఒక మండలం.. ఒక ఎన్నిక..ఎన్నో ఆశలు గ్రామాల సమస్యలను జిల్లా స్థాయిలో ప్రస్తావించడానికి, అభివృద్ధి అవసరాలపై దృష్టి సారించడానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఒక అవకాశాన్ని కల్పిస్తాయి.ఈ నేపథ్యంలో నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ బరిలో నిలవడంతో ఈ పోటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మండలం గొంతుకకు జిల్లా స్థాయిలో ప్రాధాన్యం..!

గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించాలంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి ప్రణాళికల్లో చోటు కల్పించేందుకు కృషి చేయాలి. జడ్పీటీసీ సభ్యుడికి జిల్లా పరిషత్ సమావేశాలు, సంబంధిత వ్యవస్థల ద్వారా మండల సమస్యలను ప్రస్తావించే అవకాశం ఉంటుంది.రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారించే ప్రతినిధి ఉంటే స్థానిక సమస్యలకు ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో నల్లచెరువు మండల అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పరిటాల శ్రీరామ్ అభ్యర్థిత్వంతో ప్రత్యేక ఆసక్తి..!

నల్లచెరువు జడ్పీటీసీ స్థానానికి పరిటాల శ్రీరామ్ పోటీ చేయడం ఈ ఎన్నికకు రాజకీయంగా ప్రత్యేకతను తీసుకొచ్చింది. తెలుగుదేశం పార్టీ ఆయనకు





అవకాశం కల్పించడంతో పార్టీ శ్రేణులు ఈ పోటీపై దృష్టి సారించాయి.శ్రీరామ్ విజయం సాధిస్తే జిల్లా స్థాయి రాజకీయాల్లో మరింత చురుకైన పాత్ర పోషించేందుకు అవకాశం ఏర్పడవచ్చు. అయితే, జిల్లా పరిషత్‌లో కీలక పదవులు చేపట్టడం అనేది ఎన్నికల ఫలితాలతో పాటు తదుపరి రాజకీయ పరిణామాలు, పార్టీ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

అభివృద్ధి ప్రణాళికే అసలైన కొలమానం..!

ఒక నాయకుడి ప్రాధాన్యం ఆయన రాజకీయ నేపథ్యంతో మాత్రమే నిర్ణయించబడదు. ప్రజల సమస్యలపై స్పందించడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం, అభివృద్ధి పనుల పురోగతిని పర్యవేక్షించడం వంటి అంశాలు కూడా ముఖ్యమైనవి.నల్లచెరువు మండలంలోని గ్రామాల అవసరాలను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో జిల్లా స్థాయి వేదికలపై ప్రస్తావించగలిగితే ప్రజలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ తన అభ్యర్థిత్వం ద్వారా మండల అభివృద్ధికి ఎలాంటి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది.

టీడీపీకి కీలకమైన రాజకీయ అవకాశం..!

పరిటాల శ్రీరామ్ అభ్యర్థిత్వం తెలుగుదేశం పార్టీకి మండల స్థాయిలో తన నాయకత్వాన్ని, కార్యకర్తల సమన్వయాన్ని ప్రజల ముందు ఉంచుకునే అవకాశంగా నిలుస్తోంది. సీనియర్ నాయకుల అనుభవం, గ్రామస్థాయి కార్యకర్తల కృషి, ప్రజలతో నిరంతర సంబంధాలు ప్రచారంలో కీలక పాత్ర పోషించగలవు.అభివృద్ధి అంశాలను కేంద్రంగా చేసుకుని ప్రజలతో మమేకమవడం, వారి అవసరాలను తెలుసుకోవడం, సాధ్యమైన పరిష్కారాలపై స్పష్టత ఇవ్వడం ద్వారా పార్టీ తన వాదనను ప్రజల ముందుంచవచ్చు. అయితే, ఈ ప్రయత్నాలకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన లభిస్తుందన్నది ఎన్నికల ఫలితాల్లోనే స్పష్టమవుతుంది.

ఒక అవకాశం.. ఎన్నో అంచనాలు..!

నల్లచెరువు జడ్పీటీసీ ఎన్నికలో ఎవరు విజయం సాధిస్తారన్నదే కాకుండా, గెలిచిన ప్రతినిధి మండల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తారన్నది కూడా కీలకం. గ్రామాల సమస్యలను జిల్లా స్థాయిలో ప్రస్తావించడం, అభివృద్ధి పనుల కోసం కృషి చేయడం, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలపై ప్రజల అంచనాలు ఉండటం సహజం.

మొత్తంగా.. ఒక మండలానికి జిల్లా స్థాయిలో తన సమస్యలను బలంగా వినిపించే అవకాశం కల్పించే ఎన్నికగా నల్లచెరువు జడ్పీటీసీ పోటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పరిటాల శ్రీరామ్ అభ్యర్థిత్వం, టీడీపీ శ్రేణుల కృషి, మండల అభివృద్ధిపై ప్రజల ఆకాంక్షలు ఈ ఎన్నికను ఆసక్తికరంగా మారుస్తున్నాయి. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ఏ నాయకుడికైనా అసలైన సవాలు.

పసుపు సైనికులతో దద్దరిల్లిన శెట్టూరు

- భారీ జనసందోహంతో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి. ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షో చేపట్టిన ఎమ్మెల్యే అమిలినేని
- అడుగడుగున పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు
- వైసీపీ కాదు నిజంగానే గొడ్డలి పార్టీ..ఎమ్మెల్యే అమిలినేని
- బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు అభివృద్ధికి సహకరించండి
- మాదిగలు, మాలలు అందరూ అంబెడ్కర్ అడుగు జాడల్లో నడిచేవాళ్ళమే చిచ్చు పెట్టే వారి మాటలు వినకండి
- ప్రజలకు సేవ చేసే కలిగించిన మీ అందరికి ధన్యవాదాలు







కళ్యాణదుర్గం అక్టోబర్ 31 మనం న్యూస్ : ప్రజల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించడమే వైసీపీ పార్టీ నినాదమని అలాంటి వైసీపీ పార్టీకి గొడ్డలి పార్టీ పేరే కరెక్టని, శెట్టూరులో కూడా వైసీపీ పార్టీ మాదిగలు, మాలలు అంటూ చిచ్చులు పెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తోందని ఎట్టి పరిస్థితుల్లో కూడా అలాంటివి నమ్మి గొడ్డలి పార్టీకి ఓటు వేయొద్దని తప్పకుండా కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి, 12 మంది ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం శెట్టూరు మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షోకు పోటెత్తిన పసుపు సైనికులు అడుగడుగున పూలవర్షం కురిపించగా భారీ జనసందోహం మధ్య రోడ్ షో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వైసీపీ పార్టీలోని నాయకులు ఆరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని, తిరిగి అలాంటి వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని ప్రజలు గమనించి ఓటు వేయాలని, ఇప్పటికి ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందని, రైతులను ఎప్పటికప్పుడు ఆదుకునే నాయకుడు చంద్రబాబు నాయుడు ని, 2018లో నాడు టీడీపీ ప్రభుత్వంలో భూమిపూజ చేసి పనులు మొదలు పెడితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక కనీసం రైతులకు భూమి పరిహారం చెల్లించకుండా ఒక గంప మట్టి కూడా తీయలేదని, కేవలం ఇక్కడ ఉన్న మంత్రి మాటలు చెప్పి దోచుకుని వెళ్లిందన్నారు.గతంలో శెట్టూరు మండల కేంద్రంలో ముస్లింలకు కేటాయించిన స్థలంలో సచివాలయం నిర్మాణం చేపట్టిందని అది కూడా నాశిరకంగా ఎప్పుడు కూలిపోతుందో తెలియదని తప్పకుండా ముస్లిం సోదరులకు ఆర్డీఓ తో ఎన్నికల తరువాత మాట్లాడి న్యాయం చేస్తానని, ఇక యాటకల్లు గ్రామంలో వాల్మీకి కళ్యాణమంటపం నిర్మాణం ఆగిపోతే మా స్వంత నిధులు 15 లక్షల రూపాయలు, ఎంపీ నిధులు 25 లక్షల రూపాయలు అందించి పూర్తి చేశామని, ఇక మన కళ్యాణదుర్గం గడ్డపైకి కృష్ణా జలాలు తీసుకురావడానికి మా సంస్థ దాదాపు 9 నుంచి 10 కోట్లు ఖర్చు చేసి నీళ్లను తట?యువసుకువచ్చామని, 2028 నాటికి నియోజకవర్గంలోని 140 చెరువులకు నీటితో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతం కూడా మరో కోనసీమలాగా తయారు అవుతుందన్నారు. మా గ్రామంలో మాదిగలతో మాకు మన్సీబీ సంబంధాలు ఉన్నాయని మేము ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉంటామని, అంబెడ్కర్ సాక్షిగా మాటిస్తున్నానని జనవరిలో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసి 6 నెలల్లో పూర్తి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఏఒక్కరి మాటలు వినకుండా జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు.

కేంద్ర ప్రభుత్వ పురస్కారం అందుకున్న ఎస్సై నాగమధుకు అభినందనల వెల్లువ

కణేకల్, అక్టోబరు 31 మనం న్యూస్: మండల పోలీస్‌స్టేషన్ ఎస్సై వై. నాగమధుకు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల పోలీసు శాఖలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా ఎస్పీ, కళ్యాణదుర్గం డీఎస్పీ మార్గదర్శకత్వంలో, రాయదుర్గం గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరమణ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఎస్సై నాగమధుకు ఈ గుర్తింపు దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, గత కొద్ది రోజుల క్రితం సైబర్ నేరం పట్ల అంకితభావం తో పని చేసిన నేపథ్యంలో మండల ఎస్సై నాగమధు తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా రాయదుర్గం గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరమణకు సైతం కేంద్ర ప్రభుత్వ పురస్కారం లభించడం విశేషం. వీరిద్దరికీ పోలీసు సిబ్బంది, మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు. పోలీసు శాఖలో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలందించాలని, భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. విధి నిర్వహణకు దక్కిన గుర్తింపు.. పోలీసు శాఖకు గర్వకారణం.



స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ రూమ్స్ ఏర్పాట్లు తనిఖీ చేసిన అధికారులు

కళ్యాణదుర్గం అక్టోబర్ 31 మనంన్యూస్ : పట్టణం లో జరగబోవు మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్ల పై గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి, కళ్యాణదుర్గం మరియు డి.ఎస్.పి కళ్యాణదుర్గం వారి ఆధ్వర్యం లో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎలక్షన్ ఆఫీసర్, మున్సిపల్ కమిషన్ కళ్యాణదుర్గం మరియు సిబ్బంది తో సమావేశమును నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో పోలింగ్ స్టేషన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ దగ్గర కావలసిన ఏర్పాట్లను సూచించడం జరిగినది. ఏ ఒక్క పోలింగ్ పోలింగ్ స్టేషన్ వద్ద కూడా అసాంఘిక సంఘటనలు జరగకుండా చూడాలని, ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించడం జరిగినది. తదుపరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగినది.



చెక్‌పోస్టు వద్ద రూ.27.50 లక్షల నగదు పట్టివేత

రాయదుర్గం అక్టోబర్ 31 మనం న్యూస్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న వాహనాల తనిఖీల్లో రూ.27 లక్షల 50 వేల నగదును ఎస్-ఎస్‌టీ బృందం స్వాధీనం చేసుకుంది. రాయదుర్గంలోని గాలిమారెమ్మ చెక్‌పోస్టు వద్ద శనివారం సాయంత్రం ఎన్నికల నిబంధనల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ నగదు పట్టుబడింది. దావణగెరెలో చికెన్ వ్యాపారం నిర్వహిస్తున్న శివ, తండ్రి మణి అనే వ్యక్తి దావణగెరె నుంచి చిత్తూరుకు రూ.27,50,000 నగదును తీసుకెళ్తుండగా తనిఖీల్లో గుర్తించిన ఎస్ఎస్‌టీ బృందం నగదును స్వాధీనం చేసుకుంది. అనంతరం స్వాధీనం చేసుకున్న నగదును తదుపరి చర్యల నిమిత్తం జిల్లా ఖజానా కార్యాలయానికి పంపించినట్లు రాయదుర్గం పట్టణ పోలీసు వలయ అధికారి దేవానంద్ తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున నగదు తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



ప్రజలు గెలిపిస్తే పదవిని అలంకారప్రాయం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తా

-కూటమితోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం

- అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అరుణారెడ్డి విజ్ఞప్తి



కణేకల్ అక్టోబరు 31, మనం న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి అరుణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలం లోని బ్రహ్మసముద్రం గ్రామం లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఐక్యతతోనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, సాగునీటి సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న(కమలం)గుర్తు పై ఓటు వేసి తనను, జడ్పీటీసీ అభ్యర్థి బాయినేని ఆదినారాయణను (సైకిల్ గుర్తు) పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే పదవులను అలంకారప్రాయంగా కాకుండా ప్రజాసేవకు వేదికలుగా మలుచుకుంటామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అరుణారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు గెలిపిస్తే ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తా

- అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అరుణారెడ్డి విజ్ఞప్తి



కణేకల్ అక్టోబరు 31, మనం న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి అరుణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలం లోని బ్రహ్మసముద్రం గ్రామం లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఐక్యతతోనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, సాగునీటి సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటు వేసి తనను, జడ్పీటీసీ అభ్యర్థి బాయినేని ఆదినారాయణను (సైకిల్ గుర్తు) పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

-156 పోలింగ్ కేంద్రాల్లో నేడు పోలింగ్
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్
- పటిష్ట బందోబస్తు.. సీసీ కెమెరాలతో నిఘా
- ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి



హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 31: హిందూపురం మున్సిపల్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు జరగనున్న పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులతో పాటు పోలీసు శాఖ పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణవ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హిందూపురం డీఎస్పీ రవిబాబు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు సిబ్బందిని మోహరించడంతో పాటు సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి కదలికను నిశితంగా పర్యవేక్షిస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఇనుప కంచెలతో బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, సెక్షన్ 144 అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రజలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించినా, అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



1,31,627 మంది ఓటర్లు: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ.. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 156 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, ఒక ఏపీఓతో పాటు నలుగురు ఓపీఓలను ఎన్నికల విధులకు నియమించినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,31,627 మంది ఓటర్లు ఉన్నారని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని కమిషనర్ వివరించారు. ఒక ఓటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థికి, మరో ఓటు సంబంధిత వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పట్టణ ప్రజలు పోలీసు, ఎన్నికల అధికారులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు భద్రత
- ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాలు





హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 31. హిందూపురం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నవంబర్ నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం హిందూపురం పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. డీఎస్పీ రవిబాబుతో కలిసి మోత్కుపల్లి, హస్నాబాద్, రహమత్‌పూర్ ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుమిగూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఓటర్లు క్యూలైన్లలో క్రమపద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటు వేసిన అనంతరం ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అనుమతి లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరాదని, రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పించి సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఓటరు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ రవిబాబు, సీఐలు ఆంజనేయులు, ప్రసాద్‌బాబు, కరీం, జనార్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

కదిరి అర్బన్ అక్టోబర్ 31 మనం న్యూస్: కదిరి మండల పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో పాల్గొనే అధికారుల కోసం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని శనివారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. అనంతరం ఈ ఎన్నికల కోసం ఎంపీడీవో కార్యాలయం వద్ద భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను, పోలింగ్ సామాగ్రి, ఎన్నికల కోసం అధికారులు తీసుకున్న చర్యలను రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలలో జరుగుతున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరగడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఎంపిడిఓ పోలప్ప తహశీల్దార్ రెడ్డి శేఖర్ , ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





పోస్టల్ బ్యాలెట్‌తో 81 మంది ఓటు హక్కు వినియోగం

- రెండు రోజుల్లో ఎన్నికల సిబ్బంది ఓటింగ్.. వెల్లడించిన అధికారులు

డి.హీరేహాల్, అక్టోబర్ 31 మనం న్యూస్: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా డి.హీరేహాల్ మండలంలో అక్టోబర్ 30న 45 మంది, 31న 36 మంది ఎన్నికల సిబ్బంది ఓటు వేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రక్రియలో మొత్తం 81 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి రామచంద్రుడు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దాసనాయక్ వెల్లడించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.



ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కదిరి అక్టోబర్ 31 మనం న్యూస్: కదిరి గిరిజన గురుకుల బాలుర పాఠశాల నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 జయంతి వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశ తొలి హోం శాఖ మంత్రి,ఉప ప్రధాని అయినటువంటి . సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని విద్యార్థులను తెలియజేశారు. ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని నడయాడు ప్రాంతంలో జన్మించారు.భారతదేశంలో 560 పైగా సంస్థానాలను విలీనం చేయడం జరిగిందనీ భారతదేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారన్నారు. ఆయన చేసిన సేవలు గాను భారత దేశంలో నర్మదా నది తీర ప్రాంతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని లిబర్టీ ఆఫ్ స్టాచ్యూగా దేశంలోనే ఎత్తైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలకు గుర్తింపుగా "భారతరత్న"అవార్డు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా నేడు జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపు కుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కదిరి బాలికల హైస్కూల్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసీ

కదిరి, అక్టోబర్ 31 మనం న్యూస్: కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌ల పనితీరు, లెక్కింపు హాల్స్ ఏర్పాటును జేసీ క్షుణ్ణంగా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సిబ్బందికి కేటాయించిన విధులు, సీసీ కెమెరాల నిఘా, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు తదితర మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో లెక్కింపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కళావతి, కదిరి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, కదిరి తహశీల్దార్ రెడ్డి శేఖర్ తో పాటు పలువురు రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



గ్రూప్ ఇన్సూరెన్సు మొత్తమును రికవరీ చేయండి

ఎన్ఎంయు ఏ నాయకులు



కదిరి అక్టోబర్ 31 మనం న్యూస్:
జి.వో నెంబరు225 మేరకు ఆర్టీసీ ఉద్యోగుల గ్రూప్ ఇన్సూరెన్స్ మొత్తమును రికవరీ చేయాలని ఎన్ఎం యూ బైరి శెట్టి డిమాండ్ చేశారు. కదిరి డిపో నందు పనిచేయు ప్రతి ఉద్యోగికి పదోన్నతి మరియు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీం ద్వార టైం స్కేలు పెరిగినప్పుడు తప్పనిసరిగా గ్రూప్ ఇన్సూరెన్సు యూనిట్స్ ను పెంచాలి. కదిరి డిపో నందు పెంచలేదు. తద్వార సర్వీసులో వున్నవారు, సర్వీసులో చనిపోయిన కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక నష్టము జరుగుతున్నదని. ఈ వ్యత్యాసము సవరించుటకై శనివారం కదిరి డిపో మేనేజరు కు వ్యత్యాస ఇన్సూరెన్సు యూనిట్లను రికవరీ చేసి, ఉద్యోగుల ప్రయోజనములను కాపాడలాని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ కార్యదర్శి బైరిశెట్టి డిపో మేనేజరు ఆఫీసులో అసిస్టెంట్ మేనేజరు పద్మావతికి మెమోరాండము అందజేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే నవంబరు 2026 ను సూతన గ్రూప్ ఇన్సూరెన్సు రికవరీలను జి.వో లకు అనుగుణంగా చేయించాలని ఆయన డిమాండు చేసారు. ఈ కార్యకమములో ఎన్.ఎం.యు.ఎ నాయకులు శ్రీమతి కన్యాకుమారి,గంగధరప్ప, సోమశేఖర్, ప్రతాప్ రెడ్డి, సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం

- మృతుని ఆచూకీ తెలపండి బి సీఐ వెంకటేశ్వర్లు



కదిరి అక్టోబర్ 31 మనం న్యూస్: కదిరి టౌన్, హిందూపురం రోడ్డు, వెలుగు ఆఫీసు వెనకాల గల పెనుకొండ రాయిని చెరువు తూములో శనివారం గుర్తుతెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు పట్టణ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నము సుమారు 02:00 గంటల సమయములో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహము కనిపించడంతో కదిరి టౌన్ వి.ఆర్.ఓ యెద్దుల జయప్రకాష్ పిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుని వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని తెలుపు రంగు ఫుల్ షర్టు.లక్కీ మ్యాన్ అను కంపెనీ పేరుగల తెల్లని బనియన్.నీలం రంగు ఫుల్ చెడ్డీ. స్కై బ్లూరంగు జీన్స్ ప్యాంటు,నల్లటిబెల్టు.కాళ్ళకు కాఫీ కలర్ బూట్లు. ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతుడు చనిపోయి సుమారు 3 నుండి 4 రోజులు అయి ఉండవచ్చునని,మృతదేహము కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నందున మొహము గుర్తు పట్టుటకు వీలు లేదన్నారు,పై ఆనవాళ్ళు గల వ్యక్తి గురించి గానీ, ఇటీవల కనిపించకుండా పోయిన వ్యక్తుల గురించి గానీ ఎవరికైనా ఏదైనా సమాచారము తెలిసిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఈ క్రింది నంబరుకు 9440796851 సంప్రదించాలని పట్టణ సీఐ తెలిపారు.